https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారథ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 33 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం,నవంబర్,1, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

నేడు రాష్ట్రానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాక

తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు



హైదరాబాద్, అక్టోబరు 31 : కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నవంబర్ 2వ తేదీన పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. బేగంపేట నుంచి కాకతీయ హోటల్‌కు వెళ్లనున్నారు. 4గంటల వరకు కాకతీయ హోటల్‌లో కేంద్ర హోం మంత్రి బసచేయనున్నారు. 4గంటలకు బాబా జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో అమిత్ షా పాల్గొననున్నారు. 5 గంటల నుంచి 5:30 వరకు ఎంజే మార్కెట్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌కు అమిత్ షా హాజరుకానున్నారు. అనతరం 6గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల వరకు ఉన్న రిజర్వ్ షెడ్యూల్‌లో రాష్ట్రంలోని ప్రముఖులను కేంద్ర హోం మంత్రి కలిసే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ ముఖ్య నేతలతో కూడా అమిత్ షా భేటీ అయ్యే ఛాన్స్ ఉంది.

జీహెచ్ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం..

కూల్చివేతలపై ప్రశ్నల వర్షం



హైదరాబాద్,అక్టోబర్,31:‘నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మీరే చేసి, ఇప్పుడు మళ్లీ వాటిని కూల్చివేయమని అడగడమేంటి?’అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణ అనుమతులు, కూల్చివేతల విషయంలో జీహెచ్ఎంసీ వైరుధ్యపూరిత వైఖరిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఫెన్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈసొసైటీ పరిధిలోని ప్లాట్లలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ నర్సింహారెడ్డి తదితరులు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు,సొసైటీకి చెందిన 6,039 చదరపు గజాల స్థలంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ నిర్మించి, వాహనాలు పార్క్ చేస్తోందని సొసైటీ మరో పిటిషన్ వేసింది. జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ఈ కేసును విచారించారు. తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, లేఅవుట్ కూడా క్రమబద్ధీకరించారని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, లేఅవుట్లను క్రమబద్ధీకరించిన తర్వాత, అందులోని ప్రజా వినియోగ స్థలాలను కాపాడాలని రెవెన్యూ, హైడ్రా శాఖలకు జీహెచ్ఎంసీ లేఖలు రాయడమేమిటని ప్రశ్నించారు. తమ సొంత స్థలంలోని నిర్మాణాలను తొలగించుకోకుండా, రెవెన్యూ శాఖను ఆశ్రయించాల్సిన అవసరం ఏమొచ్చిందని జీహెచ్ఎంసీని నిలదీశారు.ఈ నేపథ్యంలో, కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాలకు చివరి అవకాశంగా మూడు వారాల గడువు ఇస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

ఎల్‌నినో ఎఫెక్ట్..

తాగునీటి కోసం రూ.120 కోట్లు..

- ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు :మంత్రి సీతక్క కీలక నిర్ణయం



హైదరాబాద్,అక్టోబర్,31:ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ. 120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు.

ఇందిరా గాంధీ వర్ధంతి..

శక్తి స్థల్ వద్ద రాహుల్, ఖర్గే, సోనియా నివాళులు



అక్టోబర్ 31: భారత తొలి మహిళా ప్రధాని దివంగత ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా శనివారం ఢిల్లీలోని ఆమె సమాధి ‘శక్తి స్థల్’ వద్ద కాంగ్రెస్ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా శక్తి స్థల్‌ను సందర్శించి అంజలి ఘటించారు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికే శివకుమార్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఇందిరాగాంధీని ‘ఐరన్ లేడీ’గా అభివర్ణించారు. ‘గరీబీ హఠావో’ (పేదరికాన్ని పారద్రోలండి) నినాదం ద్వారా నిరుపేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి ఆమెఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. బ్యాంకుల జాతీయకరణ, వ్యవసాయ ఉత్పత్తుల పెంపు, అంతరిక్ష, అణు కార్యక్రమాలకు పునాదులు వేసి భారతదేశ అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చరిత్రాత్మకమని కొనియాడారు. 1917 నవంబర్ 19న జన్మించిన ఇందిరా గాంధీ, 1966 నుంచి 1977వరకు, తిరిగి 1980 నుంచి 1984 అక్టో బర్ 31న హత్యకు గురయ్యే వరకు ప్రధానిగా దేశానికి సేవలందించారు.

ఏపీ, టీజీ సహా 13 రాష్ట్రాలకు

వర్షసూచన.. అటు ఎల్‌నినో కలవరం!



న్యూఢిల్లీ,అక్టోబర్,31:ఓవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతూ వాయుగుండంగా మారుతోంది. మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో తుపాను ప్రభావం కొనసాగుతోంది. దీంతో వచ్చే రెండు, మూడు రోజుల్లో దేశవ్యాప్తంగా వాతావరణం మారనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా సుమారు 13 రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అంచనాలు చెబుతున్నాయి. అయితే ఇదే సమయంలో మరో ఆందోళనకర పరిణామం తెరపైకి వచ్చింది. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ప్రభావం బలపడుతుండటంతో రానున్న నెలల్లో భారత్‌లో వర్షపాతంపై ఎలాంటి ప్రభావం పడుతుందన్న చర్చ మొదలైంది. తెలంగాణలోనూ అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ, మోస్తరు వర్షాలు పడవచ్చని అధికారులు అంచనా వేశారు. వీటితో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోనూ వర్షాలు కురిసే సూచనలున్నాయి. దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడులోనూ కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. ఇదిలా ఉంటే..ఎల్‌నినో ప్రభావం బలపడుతుండటం భారత్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారుతోంది. ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరగడం. ఈ మార్పు ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వాతావరణ పరిస్థితులు, వర్షపాతంపై ప్రభావం చూపుతుంది.ముఖ్యంగా భారత్‌లో రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశం ఉంటుంది. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు భారత ఉపఖండంలో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడవచ్చు. ఫలితంగా కొన్ని ప్రాంతాల్లో వర్షాభావం, వ్యవసాయానికి నీటి కొరత, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అయితే ఎల్‌నినో ఏర్పడిందంటే దేశమంతా కచ్చితంగా కరువు వస్తుందని అర్థం కాదు.దాని ప్రభావం ప్రాంతాన్ని బట్టి, ఇతర సముద్ర వాతావరణ పరిస్థితులను బట్టి మారుతుంటుంది.

అమరావతికి కేంద్ర బృందం..

అర్నబ్ తుపాను నష్టంపై సమీక్ష

రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారుల వెల్లడి



అమరావతి,అక్టోబర్,31:అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి చేరుకుంది. కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం సచివాలయానికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు బృందానికి స్వాగతం పలికారు. అనంతరం సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందానికి, ఆర్టీజీఎస్ అధికారులు తుపాను నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, తుపాను వల్ల రాష్ట్రానికి రూ.4764 కోట్ల నష్టం వాటిల్లిందని, 12 జిల్లాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేక ఆసక్తి చూపింది. ముఖ్యంగా ‘మన మిత్ర’ వాట్సాప్ వేదిక ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించడాన్ని అధికారులు అభినందించారు. ఇదొక మంచి ప్రయత్నమని, ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించేలా సూచిస్తామని కేంద్ర బృందం సభ్యులు పేర్కొన్నారు. ఈ బృందం నేటి నుంచి రెండు రోజుల పాటు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక సమర్పించనుంది. రాష్ట్రానికి అవసరమైన సాయం అందేలా చూస్తామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని

దర్శించుకున్న గవర్నర్ దంపతులు..



యాదాద్రి, అక్టోబర్ 31: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శనివారం గవర్నర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఘనస్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోగా.. అర్చకులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదా లను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొం దించిన 2027 నూతన వార్షిక క్యాలెండర్‌ను శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణపై

కేటీఆర్ ప్రశ్నలు.. కేంద్రం పనితీరుపై ఫైర్



హైదరాబాద్, అక్టోబర్ 31: ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణలో కేంద్రం పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బ్యాంక్ ప్రైవేటీకరణలో కేంద్రం పారదర్శకతను పాటించడం లేదని ఆరోపించారు. ‘ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ సంపద. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.
ఐడీబీఐ బ్యాంక్ విలువను తక్కువగా అంచనా వేస్తున్నారన్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బిడ్లు రిజర్వ్ ధర కంటే తక్కువగా వచ్చినప్పుడు నిబంధనలు, వాల్యుయేషన్ విధానాలను ఎందుకు మార్చారు? హైదరాబాద్‌లోని విలువైన భూములతో పాటు ఐడీబీఐకి ఉన్న కీలకమైన రియల్ ఎస్టేట్ ఆస్తుల విలువను పూర్తిస్థాయిలో లెక్కలోకి తీసుకున్నారా? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న అభ్యంతరాలు,
ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? గొప్ప పేరున్న ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేట్ సంస్థకు అప్పగించే ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. పారదర్శకతను ఎందుకు పాటించడం లేదు? బ్యాంక్ ప్రైవేటీకరణలో ఇంత తొందర ఎందుకు?’ అని కేటీఆర్ నిలదీశారు.

ఆర్ ఓబీల నిర్మాణా లను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశం

- దిశాసమావేశంలో ఎంపీ ధర్మపురిఅర్వింద్ - అందుబాటులో ఉన్న నీటి వనరులను తాగునీటి అవసరాలకే వినియోగిస్తాం: కలెక్టర్ వెల్లడి



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31(డీకే చాటింపు): ఎల్ నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితు లను దృష్టిలో పెట్టుకు ని ప్రతి ఒక్కరు నీటి పొదుపును పాటించా లని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే మాధవనగర్, అర్సపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయిం చాలని, రానున్న నాలుగైదు నెలల్లో వీటిని అందుబాటు లోకి తేవాలని అధికా రులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్ష తన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిట రింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారా యణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తదిత రులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై సమావేశంలో చర్చిం చారు. అంతకుముందు గత సమావేశంలో చేసిన తీర్మానాలపై చేపట్టిన చర్యల గురిం చి అధికారులు ఎం.పీ దృష్టికి తెచ్చారు.నీటి లభ్యతపై ప్రజల్లో, రైతులలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కాగా, మాధవనగర్, అర్సపల్లి ఆర్.ఓ.బీల నిర్మాణాలలో ఎనలేని తాత్సారం జరుగుతోం దని ఎం.పీ సంబంధిత అధికారులపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. మైల్ స్టోన్ ప్రకారం నిర్విరామంగా పనులు జరిపిస్తూ నాలుగైదు నెలలలో పూర్తి చేయించాలని, మరోమారు గడువు పొడిగింపు ఉండ కూడదని ఆర్ అండ్ బీ, రైల్వే అధికారులకు సూచించారు. నిజామా బాద్ నగరంలో భూగ ర్భ డ్రైనేజీ పనులను కూడా వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేయా లనిగడువువిధించారు . అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న తాగునీటి సరఫరా మెరుగుదల పనులను, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణా లను సకాలంలో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.కేంద్రం నుండి కేటాయించబడిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ, నిర్దేశిత గడువులోగా ప్రజోప యోగ పనులు పూర్త య్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేత నాల నిధులను విద్యా ర్థులకు అందించారా అని ఎం.పీ సంబంధిత అధికారులను వివ రాలు అడిగి తెలుసు కున్నారు. ఇప్పటికే విద్యార్థుల బ్యాంకు ఖాతాలలో నేరుగా ఉపకార వేతనాలను జమ చేయించామని సంక్షేమ శాఖల అధికారులు ఎం.పీ దృష్టికి తెచ్చారు. కాగా, డిసెంబర్ నెలలో నిర్వహించనున్న ఖేలో ఇండియా జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలకు జిల్లా యంత్రాంగం చొరవతో ప్రభుత్వం నిజామా బాద్ జిల్లాను వేదికగా ఎంపిక చేయడం పట్ల ఎం.పీ అర్వింద్ హర్షం వెలిబుచ్చారు. క్రీడా పోటీల విజయవంతా నికి, జిల్లాలో క్రీడా సదుపాయాల అభి వృద్ధి కోసం కేంద్రం నుండి పూర్తి స్థాయిలో సహకారంఅందేలా కృషిచేస్తానని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో ఎల్ నినో ప్రభావం గురించి వివరిస్తూ, అధికార యంత్రాంగం తరపున చేపడుతున్న ప్రత్యామ్నాయ కార్యా చరణ ప్రణాళికను వెల్లడించారు. అదృష్ట వశాత్తు ఖరీఫ్ సీజన్ లో వాతావరణ పరిస్థితులు అనుకూ లించడంతో జిల్లా రైతాంగం గట్టెక్క గలిగారని అన్నారు. అయితే ప్రస్తుతం యాసంగిలో మాత్రం పంటలకు సాగునీరు అందించే పరిస్థితి లేదని,



ఈ మేరకు ప్రభుత్వంకూడా స్పష్ట మైన నిర్ణయం తీసు కుందని తెలిపారు. వర్షాభావం,ఇతర పరిస్థితులను పరిగణ లోకి తీసుకుని జిల్లా లోని 18 మండలాలలో సాధారణ కరువు నెలకొని ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించిం దన్నారు. రబీలో రైతులు వరికి ప్రత్యా మ్నాయంగా జొన్న, పప్పు దినుసులు వంటి ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. రైతులకు రాయితీపై ఆరుతడి పంటల విత్తనాలు అందిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధి కంగా నిజామాబాద్ జిల్లాలో వీటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల వచ్చే జూన్, జూలై మాసాల వరకు కూడా వర్షాలు కురిసే పరిస్థితి లేనందున ప్రస్తుతం జలాశయాల్లో నిలువ ఉన్న నీటి వనరులను పూర్తిగా తాగునీటి అవసరాలకే వినియో గించేలా ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ స్పష్టం చేశారు. గత ఏడాది శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోఇదే సమ యానికి 80 టీ.ఎం.సీ లనీరునిలువఉ ండగా , ప్రస్తుతం 35 టీ.ఎం.సీ లకే పరిమితం అయ్యిం దన్నారు. అదేవిధంగా నిజాంసాగర్ రిజర్వా యర్ లోనూ గతేడాది 17 టీఎంసీల నీరు నిలువ ఉండగా, ప్రస్తుతం 9 టీ.ఎం.సీలు మాత్రమే ఉందన్నారు. ప్రతీకూల పరిస్థితుల కారణంగా భూగర్భ జలమట్టం సైతం వేగంగా పడిపోతోందని అన్నారు. దీనిని దృష్టి లో పెట్టుకుని రైతులు రబీలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరా కు నివాళులు



(డీకే చాటింపు,హైదరాబాద్) భారత్ రత్న దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఆమే చిత్ర పటానికి నివాళులు అర్పించిన అల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావ్, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, మెంబెర్ భవాని రెడ్డి తదితరులు.

కేటీఆర్ ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్...



బెల్లంపల్లి (డీకే చాటింపు) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాదులో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసారు.బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కౌంపల్లి రాజం, రాజ్ కుమార్ (చింటూ) పెద్దనపల్లి సర్పంచ్ కల్వల శరత్ కుమార్, తో కలిశారు.ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ సింహ గర్జన, చేరికల విషయమై చర్చించారు.

రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలవండి:





మంచిర్యాల్ (డీకే చాటింపు):పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డీసీపీ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసు అమరవీరులు ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజల ధన, మాన,ప్రాణాల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని తెలిపారు.వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతో నంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసు అమరవీరులు తమ ప్రాణాలను అర్పించినట్లే, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో అవసరమని, ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే ప్రాణదానంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పోలీసు సిబ్బందితో పాటు యువత, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని డీసీపీ పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.పోలీసు శాఖతో సమన్వయంతో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ రెడ్డి,మహేందర్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ డీసీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ఎస్ఐలు,మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జై భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిహెచ్ మహేందర్,సీనియర్ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ప్రెసిడెంట్ పి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఏవి రావు, లయన్ డాక్టర్ కే సుగుణాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి

- చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి

ఎల్బీనగర్ (డీకే చాట్టింపు) పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్స్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కాండేట్ కి మద్దతుగా చైతన్యపురి డివిజన్ లోని ద్వారకాపురం కమ్యూనిటీ హాల్ లో న్యూ దిల్సుఖ్నగర్, భవాని నగర్, ద్వారకాపురం సీనియర్ సిటిజెన్స్ సభ్యులను కలిసి అప్లికేషన్ ఫార్మ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతో పాటు మాజీ కౌన్సిలర్ త్రివేది గారు,,చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి,కార్మిక శాఖ అధ్యక్షులు జలంధర్,యూత్ వింగ్ నాయకులు సాయి ప్రశాంత్,ఎస్ సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలిఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిహైదరాబాద్ -రంగారెడ్డి -మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎల్బీనగర్ నియోజకవ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడ



డివిజన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.

సైబర్ నేరాలపట్ల ప్రజ లుజాగృతులై ఉండాలి

- అదనపు పోలీస్ కమిషనర్ శుభం ప్రకాశ్



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 (డీకే చాటింపు):నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై జాగ్రత్త,ప్రజల అప్రమత్తతే ప్రమాదా లను దూరం చేస్తుంది అని అదనపు పోలీస్ కమిషనర్ శుభం ప్రకాశ్ అన్నారు. పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య, ఆదేశాల మేరకు ఫోన్ ప్లాష్ లైట్స్ తో ఫ్లాష్ వాక్ కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ప్రతి పౌరుడు సెల్ ఫోన్ వినియోగిస్తున్న డిజిటల్ కాలంలో తెలిసి తెలియకుండా సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కుకుని ఆర్థికంగా నష్ట పోతున్నాడని నిజామాబాద్ జిల్లా అదనపు పోలీస్ కమిషనర్ శుభం ప్రకాశ్ అన్నారు.సెల్ ఫోన్ లో డబ్బుల ఆశచూపి కొన్ని డబ్బులు మనకు ఆన్లైన్లో పంపించి మన తో ఎక్కువ డబ్బులు కాజేసే కేటుగాళ్లు సైబర్ నేరగాళ్ళని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటు బెదిరించి డబ్బులు మాయం చేస్తారని డిజిటల్ అరెస్టే లేవని ఆయన తెలిపారు. ప్రజలు తమ డబ్బులు సెల్ ఫోన్ ద్వారా



పంపించేటప్పుడు ఒకటికి పదిసార్లు వెరిపై చేసుకుని పంపించు కోవాలని కోరారు. ప్రజల కష్టార్జితమైన డబ్బులు సైబర్ నేర గాళ్ళపరం కాకుండా ప్రజలే చైతన్యవంతులు కావాలని ఆయన ఆశిస్తు అందుకు పోలీసు శాఖ మద్దత్తు ఉంటుందని అన్నారు. సైబర్ నేరగాళ్ళ పరమైన డబ్బులు తిరిగి తెప్పించడం కష్టంతో కూడిన పని అని అయిన రికవరీ చాలా చేస్తున్నామని ఆయన తెలిపారు. ర్యాలీతో ఒక చైతన్యం, ఒక ఆలోచన, ప్రచారం ప్రజలలోకి వెళుతుం దని బావించి ర్యాలీ నిర్వహించామని ఆయన తెలిపారు.నిజామాబాద్ జిల్లా కోర్టు నుండి ప్రారంభం అయిన ర్యాలీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది అనంతరం శుభం ప్రకాష్ పోలీసు లు ,పౌరులను ఉద్దేశిం చి ప్రసంగించారు.ర్యాలీ లో నిజామాబాద్ ఎ.సి.పి ప్రకాష్ యాదవ్ , పోలీసు అధికారులు శ్రీధర్ రెడ్డి , ప్రసాద్ , సత్యనారాయణ , సందీప్, హరిబాబు , యాదగిరి గౌడ్ , సునీల్ కుమార్ , న్యాయవాదులు , స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ చేసిన సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఘనంగా వీడ్కోలు

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 (డీకే చాటింపు):నిజామాబాద్ పోలీస్ శాఖలో అక్టోబర్ 31 న పదవి విరమణ నేపద్యంలో నలుగురు వివిధ కేటగిరీల సిబ్బందికి నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఘనంగా వీడ్కోలు పలికారు.అక్టోబర్ నెలలో పదవి విరమణ చేస్తున్న సిబ్బంది వివరములు1) టి. శ్రీనివాస్ గౌడ్,ఏ.ఎస్.ఐ, టౌన్ -5 పోలీస్ స్టేషన్ నిజామాబాద్. 2) శీలంపల్లి వెంకటేశ్వర్, ఏ.ఎస్.ఐ, నవీపేట్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్. 3) అబ్దుల్ హమీద్ ఖాన్ , ఏ.ఎస్.ఐ,టౌన్ -3 పోలీస్ స్టేషన్ నిజామాబాద్. 4) నీలి శేఖర్, హెడ్ కానిస్టేబుల్ :666, పోలీస్ కంట్రోల్ రూమ్ నిజామాబాద్.నేడు వీరి పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. వీరికి మరియు కుటుంబ సభ్యులకు శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) ఘనంగా సత్కరించడం జరిగినది. పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని , మీరు పోలీస్ డిపార్టుమెంటు కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయ పడుతామని , మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురా రోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సమావేశంలో అదనపు డి. సి. పి (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్



,ఆఫీస్ సూపరెండెంట్లు శంకర్,ఎ. జగతి,టి. వనమాల , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్మలేష్ , రిజర్వు ఇన్స్పెక్టర్ లు (అడ్మిన్/వెల్ఫేర్) ధరణి కుమార్, ఎస్.శేఖర్ బాబు , (ఎం.టి.ఓ / హోంగార్డ్స్) మరియు పదవి విరమణ వారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగింది.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి...

- బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్...



బెల్లంపల్లి (డీకే చాటింపు) పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని బెల్లంపల్లి డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్య వైశ్య భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏసీపీ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



రక్తదానం అనేది మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనోక్,వన్‌టౌన్, టూటౌన్,ఎస్సై లు రామకృష్ణ, తిరుపతి, కౌన్సిలర్ లు తిరుమల వాసు,చింతల వసంత, పోలీస్ సిబ్బంది, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, పట్టణ ప్రజలు యువకులు, నాయకులు ఆటో డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి....

- ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు

జనగామ/కొమురవెల్లి అక్టోబర్ 31డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జిల్లా కేంద్రమైన జనగామ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మండల శ్రీమల్లికార్జున స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శనివారం ఈ సందర్భంగా ఆలయ అధికారులు,అర్చకులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘనస్వాగతం పలికారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సాదరంగా ఆహ్వానించగా,ప్రధానార్చకులు అర్చక బృందం, వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం జస్టిస్ కాజా శరత్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలతో సత్కరించి



తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.సుదర్శన్,అదనపు జిల్లా న్యాయమూర్తి వై.జయప్రసాద్,చేర్యాల జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్,సబ్‌ఇన్‌స్పెక్టర్ మహేష్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల చంద్రశేఖర్‌తో పాటు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం,నవంబర్,1, 2026

అడుగుకో అవినీతి తిమింగళం!

హైదరాబాద్, : :హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలపై జరిగిన ఏసీబీ దాడులు, అక్కడ బయటపడిన రూ. 100 కోట్ల అక్రమ ఆస్తుల ఉదంతం నగరంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుందో మరోసారి నిరూపించింది. నెలకు లక్షన్నర రూపాయల పరిమిత జీతం తీసుకునే ఒక ప్రభుత్వ ఉద్యోగి, కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే ఇంతటి భారీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారనే ప్రశ్న సామాన్యుడిని విస్మయానికి గురిచేస్తోంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రభుత్వ శాఖలైన జీహెచ్ఎంసీ, జలమండలి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అనేది ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. లంచాల రూపంలో వస్తున్న ఈ అక్రమ సొమ్మంతా మెట్రో నగర శివార్లలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి అడ్డూఅదుపూ లేకుండా ప్రవహిస్తోంది. ఐటీ కారిడార్‌లోని విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లోని వందలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు మెజారిటీ భాగం ఇలాంటి కలుషిత సంపాదనతోనే కొనుగోలు చేస్తున్నారు. నిజాయితీగా సంపాదించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లేదా వ్యాపారవేత్తల కంటే, ఇరుకు గదుల్లో కూర్చునే అవినీతి ప్రభుత్వ అధికారులే నేడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసిస్తూ ధరలను కృత్రిమంగా పెంచుతున్నారు. అక్రమార్జులను పట్టుకోవడానికి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కేసుల పర్యవసానాలు శూన్యంగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం, తెలంగాణ ఏసీబీ నమోదు చేస్తున్న కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడుతున్న రేటు అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షల శాతం కేవలం 20 నుండి 25 శాతం లోపే ఉంటోంది. అంటే, పట్టుబడిన ప్రతి పది మంది అవినీతి అధికారుల్లో కనీసం ఏడుగురు చట్టంలోనిలోపాల ద్వారా క్లీన్ చిట్‌తో బయటకు వస్తున్నారు లేదా కేసులను దశాబ్దాల పాటు సాగదీసి సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఈ సేఫ్ ఎగ్జిట్ భరోసాయే అధికారులను మరింతగా బరితెగించేలా చేస్తోంది.ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఏసీబీ దర్యాప్తులో కనిపిస్తున్న లోపాలు . పక్కా సాక్ష్యాధారాలను కోర్టుల ముందుంచలేకపోవడమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆస్తుల విలువను కట్టేటప్పుడు దర్యాప్తు అధికారులు మార్కెట్ విలువను కాకుండా పాత రిజిస్ట్రేషన్ విలువను ప్రామాణికంగా తీసుకోవడం నిందితులకు మేలు చేస్తోంది. బెనామీల పేరిట ఉన్న ఆస్తులకు, సదరు అధికారికి ఉన్న ఆర్థిక సంబంధాలను చట్టబద్ధంగా నిరూపించడంలో విఫలమవుతోంది. దీనికి తోడు, కేసు నమోదైన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికే ఏసీబీకి సంవత్సరాల సమయం పడుతుండటంతో కీలక సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి. పట్టుబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో మరియు న్యాయస్థానాల్లో విచారణ జరపడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు రావడంలో జరుగుతున్న జాప్యం అవినీతి నిరోధక చట్టం ఆత్మను దెబ్బతీస్తోంది. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న లంచగొండులకు ఈ శాంక్షన్లు రాకుండా తెరవెనుక పెద్ద ఎత్తున లాబీయింగ్ సాగుతుంది. ఒకవేళ ఏసీబీ గట్టిగా ప్రయత్నించి సస్పెండ్ చేయించినా, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వారు ట్రిబ్యునళ్లు లేదా కోర్టుల నుండి స్టేలు తెచ్చుకుని, తిరిగి అదే శాఖల్లో కీలకమైన పోస్టుల్లో కొలువుదీరుతున్నారు. జలమండలి కేసులోనూ గతంలో ఇలాంటి అనుభవాలే వెలుగుచూశాయి. అవినీతి అధికారులు తమ సంపాదనను కేవలం నగదు రూపంలో కాకుండా, ఇతర దేశాల్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ లేదా సుదూర ప్రాంతాల్లో బినామీల పేరుతో భూములుగా మారుస్తున్నారు. ఏసీబీ వద్ద ఉన్న పాత తరం దర్యాప్తు పద్ధతులు ఈ ఆధునిక వైట్ కాలర్ నేరాలను ఛేదించలేకపోతున్నాయి. ఫోరెన్సిక్ ఆడిటింగ్ మరియు డిజిటల్ ఎవిడెన్స్ సేకరణలో ఏసీబీ బలోపేతం కాకపోవడం వల్ల, కోర్టుల్లో నిందితుల తరపు న్యాయవాదులు సాంకేతిక కారణాలతో కేసులను కొట్టివేయించగలుగుతున్నారు. దీనివల్ల పట్టుబడటం అనేది ఒక చిన్న ప్రమాదం మాత్రమే, శిక్ష పడటం అసాధ్యం అనే భావన అవినీతి తిమింగలాల్లో బలపడింది. ఏసీబీ కేవలం దాడుల నాటి హంగామాకే పరిమితం కాకుండా, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఏడాది లోపే నిందితుల ఆస్తులను జప్తు చేసే అధికారాలను పొందాలి. పట్టుబడిన వెంటనే ఆస్తులను ప్రభుత్వ పరం చేసే విధానం వస్తేనే భయం మొదలవుతుంది. ఏసీబీకి స్వయంప్రతిపత్తి కల్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ విభాగాన్ని అత్యున్నత స్థాయి న్యాయ నిపుణులతో బలోపేతం చేయాలి. అప్పుడే, లక్షల్లో జీతం ఉండి కోట్లలో ఆస్తులు కూడబెట్టే అధికారుల అక్రమ దాహానికి బ్రేకులు పడతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నాన్చుడు ధోరణి తగదు!

అర్హులందరికీ ప్రత్యేక జీవో ద్వారా కేటాయించాలి



డీకే చాటింపు,(హైదరాబాద్): రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యపు వైఖరిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా తప్పుబట్టింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు నిజాంపేటలో కేటాయించిన 32 ఎకరాల భూమిని పోలీసులు, రెవెన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సీల్ వేయించడం ఏమిటని వారు ప్రశ్నించారు. గత 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాంపేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు నేటికీ సొంత ఇంటి స్థలం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరించకూడదని వారు హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటనలకు, హామీలకే పరిమితం కాకుండా ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాంపేటలో జేఎన్‌జే సొసైటీకి కేటాయించిన భూమి విషయంలోనూ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకొని సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సమీకరించి చైతన్య యాత్రలు నిర్వహించడంతో పాటు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ లు హెచ్చరించారు.

మమతా రూపొందించిన ఫుట్‌బాల్ శిల్పం.. కూల్చేసిన బీజేపీ ప్రభుత్వం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ స్వయంగా రూపొందించిన భారీ ఫుట్‌బాట్ శిల్పాన్ని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసింది. కోల్‌కతాలోని ప్రసిద్ధ సాల్ట్ లేక్ స్టేడియానికి గుర్తింపుగా ఉన్న ఈశిల్పం ధ్వంసం కావడం చూసి స్థానికులు నివ్వెరపోయారు. మమతా బెనర్జీ ఆలోచనతో రూపొందించిన ఆశిల్పాన్ని 2017లో ఫీఫా అండర్-17 ప్రపంచ కప్‌కు ముందు ఏర్పాటు చేశారు. గత టీఎంసీ ప్రభుత్వపు చిహ్న మైన 'బిస్వా బంగ్లా' లోగో కూడా కూడా దీనిపై ఉన్నది.కాగా, మొండెంపై ఫుట్‌బాల్ ఉన్న ఈ స్టాట్యూపై పలు విమర్శలు కూడా వచ్చాయి. దీనిని ఆవిష్కరించినప్పటి నుంచి వివాదాస్పదంగా మారింది. ఈ విచిత్ర డిజైన్‌ను పలువురు ఫుట్‌బాల్ అభిమానులు ప్రశ్నించారు. అయినప్పటికీ అనేక ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీలకు ఆతిథ్యం ఇచ్చిన ఈ స్టేడియానికి ఒక గుర్తింపుగా అది నిలిచింది.
మరోవైపు బెంగాల్‌లో బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి, ఆ మరునాడే ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని ప్రకటించారు. క్రీడల మంత్రి నిసిత్ ప్రమాణిక్ కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు.
ప్రఖ్యాతస్టేడియం సౌందర్యానికి ఆ 'వికృతమైన' నిర్మాణం ఏమాత్రంతగినదికాదని వ్యాఖ్యానిం చారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం ఈశిల్పాన్ని కూల్చివేసింది. ఇటీవల ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆతిథ్యం ఇచ్చిన సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు సమీపంలో ఉన్నఈ శిల్పాన్ని ఉదయం తొలగించడం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. 'సాల్ట్‌లేక్ స్టేడియం ముందున్న ఆ అసహ్యకరమైన నిర్మాణం గుర్తుందా? మాటిచ్చినట్లుగానే దానిని తొలగించాం' అని బీజేపీ నాయకురాలు కీయా ఘోష్ ట్వీట్ చేశారు.

వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన

ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు
అంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి
నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి

అమరావతి: రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రి ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ,్ ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అజెఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.

ఇండియాలో 4 శాతమే పెరుగుదల..!



న్యూఢిల్లీ, : పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. హర్మూజ్ మూసివేతతో గల్ఫ్ నుంచి యురోపియన్ యూనియన్‌తోపాటు ఆసియాలోని వివిధ దేశాలకు ఇంధన సరఫరా ఆగిపోయింది. దీంతో చాలా దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. అయితే ఇరాన్ శత్రు దేశాలు మినహా మిగతా ఓడలు వెళ్లడానికి అనుమతి ఇచ్చింది. అయితే హర్మూజ్‌లో ట్రాఫిక్ కారణంగా నౌకల ప్రయాణం క్లిష్టంగా మారింది. దీంతో చాలా దేశాలు చమురు ధరలు పెంచాయి. యుద్ధం ప్రారంభమైన రెండు నెలల తర్వాత భారత్ కూడా ఇంధన ధరలు పెంచింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మే 15 వరకు లీటర్ పెట్రోల్‌పై మయన్మార్ 89.7% వరకూ, లీటర్ డీజిల్‌పై 112.7% వరకూ ధరలు పెంచింది. ప్రపంచంలో ఇదే అత్యధిక పెంపు. ఇది గ్లోబల్ సరఫరాచైన్ కల్తీ, స్థానిక పాలనా వ్యవహారాలు లేదా కరెన్సీ సంక్షోభాల సంక్లిష్ట క్రియాచక్రాల ఫలితం కావచ్చు. చిన్న మార్కెట్లలో ఈ రకమైన భారీ ఒత్తిడి వాళ్ల ఆర్థిక వ్యవస్థలను నేలమాట చేస్తుంది. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు దూకుడు, సరుకుల ధరలు అనూహ్యంగా పెరగటం, సాధ్యమైన సామాజిక అసంతృప్తికి కారణమవుతుంది.మన దాయాది దేశం పాకిస్తాన్‌లో పెట్రోల్ ధరలు 54.9 శాతం, డీజిల్ ధరలు 44.9 శాతం పెరిగాయి. మయన్మార్ తర్వాత పాకిస్తాన్‌లోనే గరిష్టంగా పెరిగింది. ఇక యూఏఈలో 52.4% (పెట్రోల్), 86.1% (డీజిల్) పెంపు, సాధారణంగా ఆయా దేశాల్లోని సబ్సిడీ తగ్గింపు లేదా గ్లోబల్ పెట్రోల్ వాహక ధరల ప్రభావం సూచిస్తుంది. అమెరికా వంటి పెద్ద మార్కెట్లలో పెట్రోల్ 44.5%, డీజిల్ 48.1% పెరగడం అనేది అంతర్జాతీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. చైనా, ఫ్రాన్స్ నుంచి మధ్యంతర స్థాయిల వరకు చైనా (పెట్రోల్ 21.7%, డీజిల్ 23.7%), ఫ్రాన్స్ (పెట్రోల్ 20.9%, డీజిల్ 31%)లో మధ్యస్థాయిలో పెరగడం, వీరు ప్రపంచ ఆర్థిక సంక్షోభాల బరువును కొంత మినహాయించుకుని ఉన్నప్పటికీ ఇంకొంచెం బాధ్యత హామిలా ఉంటుందని చూపిస్తుంది. ఇవి ఉత్పత్తి కనెక్టెడ్ డిమాండ్ మార్పులు, సంచార విధానాల తాత్కాలిక అనీయతలతో కూడా రెట్టింపు కాదు.భారతంలో పెట్రోల్ ధర 4.2%, డీజిల్ 4.4% తక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు లేదా పండిత కార్డుల ద్వారా ధరల నియంత్రణ కొనసాగడం. పౌర వాహనుల పై మోతాదులో డిమాండ్ పెరుగుదల కాకపోవడం లేదా స్థానిక మద్దతు విధానాలు.లేదా కరెన్సీ వాల్యూమ్స్, పర్ధిత రిఫైనరీ అవుట్‌పుట్ పరిస్థితులు తాత్కాలికంగా భారత ధరలను వశీకరించినట్లై ఉంటుంది.

వైఎస్ రాజారెడ్డి అరచకాలు అన్నీఇన్నీకావు

జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ అనకాపల్లి ఎంపి సిఎం రమేశ్

అమరావతి, : పులివెందులలో వైఎస్ రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన ఆకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ధి కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు.



నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖఅండ250 మంది అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరి యల్ పంపిణీ



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 ,(డికె చాటింపు):పోలీస్ ఉద్యోగాలనులక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నిజామా బాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఉచిత ప్రీ- రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో 250 మంది అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరి యల్ ను పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య పంపిణీ చేశారు.తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ , సబ్-ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించా లనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ , సరైన మార్గదర్శకత్వం అందించి , పోటీ పరీక్షలను సమర్థ వంతంగా ఎదుర్కొనేలా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. 60 రోజుల పాటు ఉచిత శిక్షణ, ఈ ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం కొనసాగ నుందనీ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్‌స్టి ట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు , నిపుణులచే అభ్యర్థు లకు శిక్షణ అందిస్తు న్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో తరగతులు నిర్వహి స్తున్నారు. పోటీ పరీక్షలకు సమగ్ర మార్గదర్శకత్వం శిక్షణలో భాగంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షలకు అవస రమైన వివిధ అంశాల పై అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పిస్తు న్నారు. ప్రశ్నలను వేగంగా , కచ్చితంగా పరిష్కరించే విధానం , సమయపాలన, పరీక్షా సరళి , ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టి తదితర విషయాల్లో నిపుణులచే మార్గద ర్శకత్వం అందిస్తు న్నారు. అంతేకాకుండా అభ్యర్థుల్లో పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు నిరంతర సాధన ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేలా శిక్షణ ఇస్తున్నారు. క్రమశిక్షణ , పట్టుదల తోలక్ష్యాన్ని సాధించాలి అన్నారు. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో ఒక భాగమని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతపై ఆర్థిక భారం పడకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే సంక ల్పంతో ఉచిత ప్రీ-రిక్రూ ట్‌మెంట్ శిక్షణ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసిన ట్లు



పేర్కొన్నారు. ఈ 60 రోజుల శిక్షణను అభ్యర్థులు ఒక విలువైన అవకాశంగా భావించి , ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజర యరని ,అధ్యాపకులు అందించే సూచనలు పాటిస్తూ కష్టపడి చదవడంతో పాటు , నేర్చుకున్న అంశాలను ప్రతిరోజూ పునశ్చరణ చేసుకోవాలని తెలిపారు. తమలోని బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించేందుకు నిరంతరం కృషి చేయా లని సూచించారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ , పట్టుదల , నిరంతర శ్రమతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధించవచ్చని అభ్య ర్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నిజామాబాద్ సీటీసీ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, రాజశేఖర్ , అధ్యాపక బృందం, శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా కు బీ సీ కమిషన్ నివాళులు



(డీకే చాటింపు , హైదరాబాద్): దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధి 42వ వర్ధంతి సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్‌లు నగరం లోని నక్లెస్‌రోడ్‌లోని ఇందిరా గాంధి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.నిరంజన్ మాట్లాడుతూ ఇందిరా గాంధి మరణించి 42 సంవత్సరాలు గడిచినా ఈ దేశ ప్రజలు ఆమె పాలనను ఇందిరమ్మ పాలనగా గుర్తిస్తూ అటువంటి పాలననే దేశంలో, రాష్ట్రంలో కావాలని ఇప్పటికీ కోరుకుంటున్నారన్నారు.ఆమె హయాంలో రాజ భరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ లాంటి విప్లవాత్మకమైన నిర్ణయాలను అమలు చేసి, పేదలకు బ్యాంకులను అందుబాటులో ఉంచి వారికి రుణ సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. తద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారికి కూడా బ్యాంకు రుణాలు లభించి, ఎంతో మేలు జరిగింది.ఇందిరా గాంధి 1970లో జరిగిన ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో భారత్ గెలిచి బంగ్లాదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నారు.

నారోజు కుమారస్వామికి శుభాకాంక్షల వెల్లువ!

- రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖుల అభినందనలు

- స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలు



హైదరాబాద్, (డీకే చాటింపు)బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణంలో, కోలాహలంగా సాగాయి. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు నారోజు కుమారస్వామికి నేరుగా కలసి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనను అభినందిస్తూ... కుమారస్వామి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజాసేవా కార్యక్రమాల్లో ఆయన మరింత చురుకుగా పాల్గొంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రాష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఆయన నాయకత్వ పటిమను పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా నేరుగా మరియు వివిధ మాధ్యమాల ద్వారా కుమారస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబెర్ తల్లోజు ఆచారి, మాజీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకురాలు మౌనిక సుంకర తదితర ముఖ్య నేతలు ఉన్నారు.అందరి అభిమానాలు, ఆశీస్సుల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో నారోజు కుమారస్వామి మాట్లాడారు. "నా జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన రాజకీయ ప్రముఖులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు. మీరంతా నాపై చూపిన ఆప్యాయత, అభిమానాలు నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయి. ఈ ప్రేమాభిమానాలు సమాజం పట్ల మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి, మరింత బాధ్యతతో పనిచేయడానికి నాకు ఎనలేని ప్రోత్సాహాన్నిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు.

ఏ ఐ వచ్చాక మనుషులతో పనిలేదనడం కేవలం అపోహ మాత్రమే

- టీకేఆర్ మెగా జాబ్ మేళాలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఐఏఎస్!







మహేశ్వరం, (డీకే చాటింపు)హైదరాబాద్, మీర్పేట్ టీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) ప్రాంగణంలో ఈరోజు "మెగా జాబ్ మేళా-2026 అత్యంత ఘనంగా నిర్వహించబడింది. నంబ ఎన్ బి ఏ టి ఐ ఈ ఆర్ 1 మరియు నాక్ ఏం గ్రేడ్ సాధించిన ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏర్పాటు చేసిన ఈ ఉపాధి మేళాలో 150కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ జుఖీా డ ు డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ జయేష్ రంజన్ ఐఏఎస్ గారు మాట్లాడుతూ --- "ప్రస్తుతంూ× వచ్చాక మనుషులతో పనిలేదు అనేది కేవలం అపోహ మాత్రమే" అని స్పష్టం చేశారు.ఆయన మాట్లాడుతూ --- "భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవడం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. వ్యక్తిగత నైపుణ్యాలను పెంచుకుంటూ టీమ్‌తో కలిసి పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. తాను గతంలో జనూలో మొదటిసారి రిపోర్ట్ చేసినప్పుడు నేర్చుకున్న అంశాలు తన కెరీర్‌లో ఎంతగానో ఉపయోగపడ్డాయి. ప్రతి వ్యక్తి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, ఇతరులతో కలిసి పనిచేస్తేనే ఏ సంస్థ అయినా అభివృద్ధి చెందుతుంది. అలాగే టీమ్‌లో ఉన్న ప్రతి ఒక్కరి నైపుణ్యాన్ని గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లాలి" అని సూచించారు.అలాగే --- "ూ× సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ, మనుషులలో ఉండే నైపుణ్యం, ప్రతిభ మరియు సృజనాత్మకతకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. మార్కెట్‌లో అనేక కంపెనీలు, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి; విద్యార్థులు తమ టాలెంట్‌ను బట్టి వాటిని సాధించుకోవాలి. 150కి పైగా కంపెనీలను ఒకే వేదికపైకి తెచ్చి యువతలో కొండంత భరోసా నింపిన టీకేఆర్ యాజమాన్య ప్రయత్నం ఎంతో ప్రశంసనీయం" అని కొనియాడారు.టికేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తీగల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ --- "విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే మా సంస్థ ప్రధాన లక్ష్యం. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుని, వచ్చిన ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తులో కూడా విద్యార్థుల ఉపాధి కోసం ఇలాంటి భారీ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ టి. హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ శ్రీ టి. అమర్‌నాథ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ డా తీగల అనిత రెడ్డి ,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామస్వామి రెడ్డి, కన్వీనర్ ఆర్. అయ్యప్ప శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రొహిబిషియన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ డిపార్ట్మెంట్లో జాటోతు బాలు నాయక్ సేవలు ప్రశంసనీయం.. ఏసీ నవీన్ కుమార్ వెల్లడి



హనుమకొండ డీకే చాటింపు అక్టోబర్ 31 వరంగల్ జిల్లా ప్రొహిబిషియన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ డిపార్ట్మెంట్లో హెడ్ కానిస్టేబుల్ గా 35 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన జాటోతు బాలు నాయక్ సేవలు ప్రశంసనీయమని,మిగతా ఉద్యోగులకు ఆదర్శప్రాయ నీయమని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ఎన్ఫోర్స్మెంట్ నవీన్ కుమార్ మీడియాకు శనివారం తెలిపారు.వరంగల్ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన ప్రొహిబిషియన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ డిపార్ట్మెంట్లో జాటోతు బాలు నాయక్ పదవీ విరమణ,ఆత్మీయ వీడ్కోలు వేడుకలకు ముఖ్య అతిథిగా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాటోతుబాలు నాయక్ దాదాపు 35 సంవత్సరాలుగా ఉద్యోగ విధుల్లో అంకితభావంతో,క్రమశిక్షణతో కర్తవ్య నిర్వహణ చేసి అనేక మంది అధికారుల ప్రశంసలు పొందారని తెలిపారు. వారి భావి జీవితం సుఖ సంతోషాలతో, నిండూ నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ జాటోతుబాలు నాయక్ మీడియాతో మాట్లాడుతూ తన 35 సంవత్సరాల కర్తవ్య నిర్వహణలో అనేక మంది అధికారుల ప్రశంసలు, మన్ననలతో పాటు అనేక అవార్డులు,ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు తెలిపారు.అనంతరం సహచర ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .సహచర ఉద్యోగులు హెడ్ కానిస్టేబుల్ జాటోతు బాలు నాయక్ చేసిన సేవలను కొనియాడారు.అనంతరం బాలు నాయక్ ను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బ్రహ్మానంద రెడ్డి,సిఐ హరి,ఎస్సై రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్స్ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్ముల సత్యనారాయణ,ఎక్సైజ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాడిశెట్టి శ్రీనివాస్, శరత్ కుమార్, శ్రీనివాస్ కుమార్, బాబు,సత్య ప్రసాద్, కానిస్టేబుల్స్ డయానా ,స్వరూప, సునీత, వరుణ ్,నరేందర్,సాంబరాజు,మల్లయ్య,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివి

- అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాస్

- సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు



జగిత్యాల్, (డీకే చాటింపు)అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో జగిత్యాల్ లో స్వర్ణకార కాంప్లెక్స్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నాం బొందుకూరి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం కొరకు ఎన్నో పోరాటాలు చేసి 1947లో స్వాతంత్రం తెచ్చుకొని భారతదేశం ప్రధానిగా ఉ అవకాశం వచ్చిన చేయకుండా మరొకరికి అవకాశం కల్పిస్తూ హోం మినిస్టర్ గా బాధ్యతలు చేపట్టి తర్వాత సర్దార్ వల్లభాయ్ 1947లో తెలంగాణ ప్రాంతం బానిస బతుకు లేదే ఉండేది సర్దార్ వల్లభాయ్ పటేల్ హోమ్ మినిస్టర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశంలో సెప్టెంబర్ 17 నాడు తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడం జరిగింది సర్దార్ వల్లభాయ్ పటేల్ చేశారు మరి చేసిన సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు జగిత్యాల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కలికోట వేణుగోపాల్ చారి సంఘ సభ్యులు సింహరాశి బుచ్చయ్య వడ్లూరి శంకరయ్య పాంచాల శ్రీనివాస్ ప్రభాకర్ తుమ్మనపల్లి మోహన్ సత్యనారాయణ కే నరసింహ చారి మండలోజు శ్యామ్ లచ్చన్న నరసయ్య వెంకటేష్ రాజమౌళి శ్రవణ్ మహేష్ రవి హరీష్ చంద్రశేఖర్ రమేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు



పోలీస్ శాఖ ఆధ్వర్యం లో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలు





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 (డీకే చా టెంపు):సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సంద ర్భంగాజాతీయఐక్యత దినోత్సవం కేంద్ర హోమ్ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యాక్రమం నిజామా బాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బంది తో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని "రాష్ట్రీయ ఏక్తా దివస్ " ను జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపు కుంటున్నాము. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో మరియు దేశ సమగ్రత (ఐక్యత) కొరకు కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి గా,భారత దేశంలో గల అన్ని సంస్థానాలను విలీనం చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషించారని ,ఉక్కు మనిషిగా పేరు సాధించాలన్నారు.జయంతి వేడుకలలో అదనపు డి.సి.పి (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ ,ఎ. ఓ ఆసియా భేగం , నిజామాబాదు , ఐటీ , సి.సి.ఆర్.బి ఎ. సి. పి లు ప్రకాష్ , ఆర్. నరేందర్ ,గురు నాయుడు ఆఫీస్ సూపరింటెండెంట్లు , రిజర్వు ఇన్స్పెక్టర్స్ , సి.ఐ లు, ఎస్. ఐ లు , పోలీస్ స్టేషన్ సిబ్బంది , ఎ.ఆర్ , స్పెషల్ పార్టీ సిబ్బంది , హోమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం అఘోర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 (డికె చాటింపు):నిజామాబాద్ నగరా నికి సమీపంలో ఉన్న శ్రీ అగోర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారం ల వెలిసింది. అతి ప్రాచీనమైన ఈ దేవాలయం మాణిక్ బండార్ గ్రామ పరిధి లో నిజామాబాద్ ఆర్మూర్ రహదారి పక్కన గుట్టపైన వెలిసింది. అతి పురాణతనమైన ఆలయం అభివృద్ధికి యువకులు ,భక్తులు సహకరించడంతో సౌకర్యాలు కొంతమేర మెరుగు పడ్డాయి. ఆలయం లో నిత్య పూజలతో పాటు ప్రతి శనివారం భక్తుల సహకారంతో అన్నదానం చేస్తున్నట్లు పూజారి సురేంద్రచారి అరుణ్ లు వివరించారు. ఆలయ అభి వృద్ధికి భక్తులు రవి మాలోత్ ,వినోద్ ,సాయి ,సంపత్ తదిత రులు సహకరిస్తు న్నారు. ప్రతి శనివారం అన్నదానం కొరకు దాతలు ఇచ్చే విధా నాలతో భోజన ఏర్పా ట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ ఆల యంలో నిష్టతో మోక్కి న వారికి కోర్కెలు నెరవేరుతున్నాయని భక్తుల నమ్మకం. మాదాపూర్ కు చెందిన అనంతరావు దంప తులు అన్న ప్రసాదం కొరకుపూజలునిర్వ హించి విరాళాలు అందజేశారు. నిజాం బాద్, మాక్లూర్, ముబారక్ నగర్, మాణిక్ బందర్, గంగస్థాన్ తదితర ప్రాంతాల నుంచి 300 మంది భక్తుల వరకు విచ్చేశారు.

ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి

-కేసుల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి...

-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని(ఎస్ డి పి ఓ) తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, రిజిస్టర్లు,పెండింగ్ ఫైళ్లు, కేసుల పురోగతిని పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు పూర్తి పారదర్శకత,క్రమశిక్షణ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి కేసులో నిష్పక్షపాతంగా, నాణ్యతతో దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా పక్కా ఆధారాలు సేకరించాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును ప్రాధాన్యతతో చేపట్టి,నిర్ణీత 60 రోజుల గడువులోపు చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు.ఆస్తి నేరాల నియంత్రణ,దొంగతనాలఛేదన,రాత్రి గస్తీ,పాత నేరస్తులపై నిఘా పెంచాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు,కేసుల దర్యాప్తును పర్యవేక్షించాలని సూచించారు,ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో, వృత్తి నైపుణ్యంతో పని చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు,కేటి మల్లేష్, బాలరాజు,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్..!



కాకినాడ: పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు తక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్దతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్దానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మి నిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూ పించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..

ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూడీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యంలో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి.

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలి

- బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..



ఎల్బీనగర్ (డీకే చాటింపు) భారతదేశ తొలి హోంమంత్రి, మాజీ ఉపప్రధాని, ఉక్కుమనిషి, స్వతంత్ర భారతదేశంలో సంస్థానాల విలీనానికి విశేష కృషి చేసిన మహనీయుడు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్ ఆధ్వర్యంలో సరస్వతీ నగర్ చౌరస్తా వద్ద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్‌చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో, రజాకార్ల అరాచకాలకు ముగింపు పలకడంలో వారు చూపిన ధైర్యసాహసాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసంవారు చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదా యకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ చిలుకూరి రాంరెడ్డి, బీజేపీ నాయకులు మురళి, ఓంకార్, బద్దం వివేకానంద రెడ్డి, సుబ్బారెడ్డి, భీష్మాచారి, బాబు చౌదరి, సతీష్ చారీ, కిరణ్ మై, దేవి, వివేక్ చారీ, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్మూర్ రానున్న కేటీఆర్

ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 31 (డీకే చాటింపు): ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటిఆర్ ఆర్మూర్ వస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుండి ఆర్మూర్ మీదుగా అదిలాబాద్ వెళ్లున్నారని అక్కడ జరిగే రైతు గర్జన సభకు వెళ్తూ మార్గమధ్యంలో ఆర్మూర్ పట్టణానికి వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకడానికి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు ఉదయం 10:00 గంటల లోపు మానస స్కూల్ వద్దకు పెద్ద ఎత్తున విచ్చేసి స్వాగతం పలికి బైక్ ర్యాలీతో వెంకటేశ్వర కాలనీలో గల జీవన్ రెడ్డి నివాసానికి చేరుకునే విధంగా ర్యాలీ జరుగు తుంద న్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

కలెక్టరేట్ లో రాష్ట్రీయ ఏక్తా దివస్





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31 (డీకే చాటింపు): రాష్ట్రీయ ఏక్తా దివస్ ను పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అద నపు కలెక్టర్లు రాజా గౌడ్, భుజంగరావు తదితరులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులుఅర్పించారు.అనంతరం,అధికారులు, సిబ్బందిచే జిల్లా రెవెన్యూ అధికారిణి గీత ప్రతిజ్ఞ చేయిం చారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకిత భావంతో కృషి చేస్తా నని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొం దించేందుకు శాయశ క్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తా నని ప్రతిజ్ఞ చేయించా రు. కార్యక్రమంలో వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

19వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 (డీకే చాటింపు):గత 19 రోజులుగా సమ్మె చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగు లకు సమాన పనికి సమానమైన వేతనం ఇవ్వాల్సిందేనని తమ మద్దతు ఉంటుందని ఈరోజు నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. బిజెపి అధ్యక్షులు కులచారి దినేష్ పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డి తదితరులు మద్దతు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పార్లమెంటులో కూడా చర్చిస్తానని ఈ సంద ర్భంగాఎంపీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం బాధాకరమని వెంటనే సమస్యలు పరిష్క రించి ఉద్యోగుల బాధలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు ఉద్యోగులు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడే మక్తల్ లో అయ్యప్ప గురుస్వాములకు సన్మా నోత్సవం

-అఖిల భారత అయ్యప్ప దీక్షప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాలో 25 సంవత్సరాల మాలధారణ పూర్తి చేసుకున్న అయ్యప్ప గురు స్వాములకు ఆదివారంమక్తల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సన్మానొత్సవం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య శనివారం ఒక ప్రకటన తెలిపారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు రాజు దేశ్ పాండే గురుస్వామి సన్మానొత్సవం నిర్వహించాలని సంకల్పించారని ఆయన తెలిపారు .నారా యణపేట జిల్లాలో అయ్యప్ప స్వామి భక్తులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గురుస్వాములకు సమాచారం అందించి మక్తల్ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే సమ్మానొ త్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

హమ్మయ్య.. ఆ ఉగాండా మహిళకు ఎబోలా నెగెటివ్..!



ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలా పై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉగాండా నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ మహిళలో ఈ వైరస్ లక్షణాలు కనిపించడంతో.. వెంటనే అప్రమత్తమైన వైద్య విభాగం ఆమెకు పరీక్షలు నిర్వహించింది. తాజాగా ఆమెకు నెగెటివ్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు ధ్రువీకరించారు. “ఎబోలా కట్టడికి ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దు. ప్రభుత్వం, వైద్య విభాగం జారీ చేసే సమాచారంపై మాత్రమే ఆధారపడాలి” అని సూచించారు. ఈ నెల 23న ఉగాండా దేశానికి చెందిన మహిళ ఒకరు కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తుండటంతో.. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ఎ)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది.

దేశంలో మందుతున్న ఎండలు.. ప్రజలకు జాగ్రత్తలు చెప్పిన ప్రధాని బుండిబుగ్యో ఎబోలాకు రష్యా వ్యాక్సిన్..! ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలా ా వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో వెల్లడించారు. దక్షిణాఫ్రికాలోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు ‘ఎక్స్’లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు ఎబోలా కొత్త స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ఎ)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది.

పొంచి ఉన్న కరువు పరిస్థితులు..?

గత ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు కురిసాయి. పంటలు సమృద్ధిగా పండాయి. కానీ ఈ ఏడాది అలా పరిస్థితి ఉండదని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రధానంగా పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా మారుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా.. 2026 లో అత్యంత బలమైన ఎల్ నినో పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురిసే అవకాశం కనిపించడం లేదని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వర్షాకాలం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది రైతులకు అత్యంత కష్టతరంగా మారబోతోందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే ముందుగానే ఈ హెచ్చరికలు వచ్చాయి. కానీ ఎల్ నినో ప్రభావం ఈ స్థాయిలో ఉండబోతుంది అని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని ప్రాథమిక విశ్లేషణల ప్రకారం ఈ ఏడాది ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అర్థమవుతోంది. ఈ శతాబ్దంలోనే అత్యంత తీవ్రమైన ఉష్ణ మండల వాతావరణం నమోదయ్యే ప్రమాదం ఉంది. రుతుపవనాల గమనాన్ని అస్తవ్యస్తం చేసి.. వర్షాలు పడకుండా చేస్తోందని తెలుస్తోంది. వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రభావం ఉన్న ప్రతిసారి మన దేశంలో వర్షపాతం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. అటువంటిది ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. సుదీర్ఘమైన కరువు కాటకాలకు దారి తీయవచ్చు అని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే నైరుతి రుతుపవనాలను ఎల్ నినో నాశనం చేస్తుందని చెబుతున్నారు. వర్షాలు సరిగ్గా పడక తీవ్ర దుర్భిక్షం ఏర్పడుతుందని.. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గి.. భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని.. రైతాంగం తీవ్ర పెట్టుబడి నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరికలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.మెరికా, ఇరాన్ దేశాల మధ్య నిన్నటిదాకా భీకరమైన యుద్ధం జరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా ఆ యుద్ధం తాత్కాలికంగా వాయిదా పడింది. యుద్ధం వల్ల జరిగే దాడులు విపరీతమైన కాలుష్యానికి కారణమవుతుంటాయి. కాలుష్యం వల్ల వాతావరణంలో అనేక రకాలుగా మార్పులు చోటుచేసుకుంటాయి. వాటి వల్ల కరువు కాటకాలు ఏర్పడుతుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధాన్ని తీసుకుంటే.. నాడు అమెరికా వేసిన న్యూక్లియర్ బాంబు వల్ల జపాన్ తీవ్రంగా నష్టపోయింది.

ఏపీలో ఫ్రీహోల్డ్ భూములపై కీలక నిర్ణయం..!

రాజమండ్రి, : ఏపీలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు నేడే, రేపో ఉత్తర్వులు కూడా వచ్చే అవకాశం ఉ:ది. మిగిలిన భూములకు సంబంధించి త్వరలోనే సమావేశమై చర్చించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. త్వరలోనే ఈ ఫ్రీహోల్డ్ భూముల అంశంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలోని సచివాలయంలో సమావేశమైంది.. ప్రధానంగా ఫ్రీ హోల్డ్ భూములు, 22ఏ, ఈనాం భూముల సమస్యపై చర్చించింది. ఫ్రీహోల్డ్ భూముల అంశంపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయగా.. వీటిలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించాలనే నిర్ణయానికి వచ్చారు. మిగిలిన 5.74 లక్షల ఎకరాలపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో.. లక్షలమంది రైతులకు ఊరట దక్కింది. ఈ భూముల రిజిస్ట్రేషన్లకు నిబంధనలకు అనుగుణంగా అనుమతించాలని నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు. 2023లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది.. పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూమిల్ని 20 ఏళ్లు దాటిన తర్వాత విక్రయించొచ్చని ఫ్రీహోల్డ్ ఆదేశాలు ఇచ్చింది. అయితే గత ప్రబుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని.. కొంతమంది తక్కువ ధరకు పేదల నుంచి భూముల్ని కొనుగోలు చేసి.. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చుకునే ఆరోపణలు వచ్చాయి.నిబం ధనలకు విరుద్ధంగా లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్‌గా మార్చినట్లు ప్రభుత్వానికి నివేదికలు చేరాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల అంశంపై విచారణ చేయించి.. భారీగా భూముల్ని ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది

లాభాల స్వీకరణతో నష్టాలు...



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) దేశ వృద్ధిరేటు అంచనాలను తగ్గించి, ద్రవ్యోల్బణ అంచనాను ఆర్‌బీఐ పెంచడంతో.. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో సూచీలు స్వల్ప నష్టాలతో ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, ఆసియా మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, అంతర్జాతీయ అనిశ్చితులు కూడా ఇందుకు తోడయ్యాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 56 పైసలు పెరిగి 95.18 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 1.83% నష్టంతో 93.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.43,000 కోట్లు తగ్గి రూ.461.60 లక్షల కోట్ల (4.84 లక్షల కోట్లు డాలర్ల)కు పరిమితమైంది. లాభాల్లో మొదలై.. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 74,629.94 పాయింట్ల వద్ద లాభాల్లో (క్రితం ముగింపు 74,360.01) ఆరంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి వచ్చిన సూచీ..

మళ్లీ కాసేపటికే లాభాల్లోకి వెళ్లింది. అనంతరం అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో, మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోనే కదలాడింది. చివరకు 116.67 పాయింట్ల నష్టంతో 74,243.34 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 49.85 పాయింట్లు కోల్పోయి 23,366.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 23,282.65 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని; 23,516.35 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 532 పాయింట్లు; నిఫ్టీ 181పాయింట్లు నష్టపోయాయి. 13 మినహా నష్టాల్లో.. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 13 మినహా మిగతావి నష్టపోయాయి. ట్రెంట్ 2.21%, టీసీఎస్ 1.85%, టాటా స్టీల్ 1.78%, ఎన్‌టీపీసీ 1.28%, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 1.2%, భారతీ ఎయిర్‌టెల్ 1.07% తగ్గాయి. హిందుస్థాన్ యునిలీవర్ 2.05%, అదానీ పోర్ట్స్ 1.82%, బజాజ్ ఫైనాన్స్ 1.75%, యాక్సిస్ బ్యాంక్ 1.66% పెరిగాయి.

అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం...!



మార్కెట్ పల్స్ ఆర్బీఐ ద్రవ్య సమీక్ష, మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు, వర్షపాతం అంచనాలు కీలకం దేశీయ స్టాక్ మార్కెట్లను పశ్చిమాసియా సంక్షోభానికితోడు వర్షాభావ పరిస్థితుల భయాలు వెంటాడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినా.. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే వీలుందన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి మరి. ఈ కారణంగానే గత వారం చివరి రోజు ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలకు లోనయ్యాయి. దీంతో అంతకుముందు వారంతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 639.61 పాయింట్లు లేదా 0.84 శాతం పడిపోయి 74,775.74 దగ్గర నిలిచింది. నిఫ్టీ 171.55 పాయింట్లు లేదా 0.72 శాతం కోల్పోయి 23,547.75 వద్ద స్థిరపడింది. ఇక ఈ వారం ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష ఉన్నది. ఇందులో నిర్ణయాలు బ్యాంకింగ్, ఆటో, రియల్టీ షేర్లను ఎక్కువగా ప్రభావితం చేయనున్నాయి. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కీలక వడ్డీరేట్లను పెంచితే సెల్లింగ్ ప్రెషర్ ఖాయమని చెప్పవచ్చు. తగ్గిస్తే పెట్టుబడులకు మద్దతు లభించినట్టే అనుకోవచ్చు. అలాగే మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు పెరిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి. దీంతో చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడి తప్పదు. అయితే శాంతి స్థాపనకు అడుగులు పడితే మార్కెట్లు పుంజుకోవచ్చు. తగ్గే ముడి చమురు ధరలు ఇందుకు దోహదం చేయగలవు. కానీ దేశీయ మార్కెట్లో పెరుగుతున్న పెట్రో ధరలు.. ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయి. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ రెపో రేటు పెరుగుతుందన్న అంచనాలే గట్టిగా వినిపిస్తున్నాయి. కాగా, జనవరి-మార్చికిగాను ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాల ప్రభావం కూడా మార్కెట్ ట్రేడింగ్‌పై ఒకింత ఉండనున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. ఇటీవలికాలంలో రూపీ వాల్యూ పెరుగుతుండటం ఒకింత సానుకూల అంశంగానే చెప్పుకోవచ్చు.

ప్రపంచ అగ్రగామి 4 సంస్థల్లోకి టాటా మోటార్స్!



ఇటలీ ట్రక్కుల తయారీ సంస్థ 'ఇవెకో'ను కొనుగోలు చేయడం ద్వారా ప్రపంచంలో అగ్రగామి 4 వాణిజ్య వాహన తయారీ సంస్థల్లో ఒకటిగా టాటా మోటార్స్ నిలవనుందని కంపెనీ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు.గోవాలో జరిగిన టాటా మోటార్స్‌కమర్షియల్ వెహికల్స్ డీలర్ బిజినెస్ ప్లానింగ్ మీట్ 2026లో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. 2017లోటాటా గ్రూప్ వార్షికాదాయం 100 బిలియన్ డాలర్లు (సుమారు రూ.9.50 లక్షల కోట్లు) అయితే.. ఇప్పుడు గ్రూప్ వాహన విభాగం ఒక్కటే 80 బి.డాలర్ల (రూ.7,60,000 కోట్లు) ఆ దాయాన్ని నమోదు చేస్తోందని, ప్రపంచవ్యాప్తంగా పోటీ ఇచ్చేలా కంపెనీ తయారైందని వెల్లడించారు. 'అంతర్జాతీయంగా అత్యంత ప్రభావవ ంతమైన వాణిజ్య వాహన సంస్థను నిర్మించనున్నాం.

ఇవెకో కొనుగోలు ద్వారా ప్రపంచ అగ్రగామి సంస్థల సరసన టాటా మోటార్స్ నిలుస్తుంది' అని చంద్రశేఖరన్ ధీమా వ్యక్తం చేశారు.

ఇవెకో కొనుగోలుకు సంబంధించి, నియంత్రణపరమైన అనుమతుల ప్రక్రియ నడుస్తోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబరులో ఈ లావాదేవీ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. దీని వల్ల అధునాతన అంతర్జాతీయ సాంకేతికతలు, విదేశీ మార్కెట్లు టాటాలకు అందుబాటులోకి వస్తాయి. రాబోయే అయిదేళ్ల పాటు బలంగా ఉన్న విభాగాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంటూనే, కొత్తగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో అగ్రస్థానాన్ని దక్కించుకోవడంపై టాటా మోటార్స్ దృష్టి పెట్టనుంది. వచ్చే 3-4 ఏళ్లలో అమ్మకాల వృద్ధి ద్వారా, పలు మార్కెట్లలో కంపెనీ మరింత బలోపేతం కానుంది.

సాంకేతికత, ఆవిష్కరణల్లో అగ్రస్థానంలో కొనసాగడానికి టాటా మోటార్స్ పరిశోధన- అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టనుంది. వాణిజ్య వాహన విభాగాల్లో విద్యుత్ మోడళ్లు తీసుకురావడం, హైడ్రోజన్‌తో నడిచే వాహనాలు సహా భవిష్యతరం ఇంజిన్లు అభివృద్ధి చేయడం, డిజిటలైజేషన్, ఏఐ ఆధారిత మార్పులపై దృష్టి పెట్టనుంది.

ఇరాన్ పౌరుల కోసం విరాళాలు.. సౌదీలో ఇద్దరు భారతీయుల అరెస్ట్



ఇరాన్ పౌరులకు సాయం చేయబోయి ఇద్దరు భారతీయ సోదరులు విదేశంలో చిక్కుల్లో పడ్డారు. టెహ్రాన్ ఎంబసీకి విరాళం పంపడంతో వారిని సౌదీ అరేబియా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాకు చెందిన మహమ్మద్ జాఫర్ ఐదేళ్ల కిందట ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వలస వెళ్లాడు. కొన్నాళ్లకు అతడి సోదరుడు మహమ్మద్ రహీబ్‌ను కూడా తీసుకెళ్లాడు. ఇటీవల పశ్చిమాసియాలో యుద్ధం వేళ ఇరాన్ (×తీఖఅ) పౌరులకు సాయం చేయాలని జాఫర్‌ను అతడి తల్లి కోరారు. దీంతో భారత్‌లోని ఇరాన్ దౌత్యకార్యాలయ బ్యాంకు ఖాతాకు అతడు 200 రియాల్స్ నగదును విరాళంగా ఇచ్చాడు. అయితే, ఆ డబ్బును తన సోదరుడు రహీబ్ ఫోన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశాడు.

ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ విషయం తెలుసుకున్న సౌదీ అరేబియా భద్రతా సిబ్బంది మార్చి 27న రహీబ్‌ను అరెస్టు చేసి విచారణ జరిపారు. మూడు రోజుల తర్వాత జాఫర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారు ఎక్కడున్నారో తెలియరాలేదు. దీంతో భారత్‌లోని వీరి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కేంద్రాన్ని సాయం కోరారు. తమ కుమారులను విడిపించాలనివిదేశాంగ శాఖను అభ్యర్థించారు. ఈ ఘటనపై రియాద్‌లోని భారత ఎంబసీ అధికారులు స్పందించారు. భద్రతా సంబంధిత వ్యవహారాల్లో జాఫర్, రహీబ్‌లను సౌదీ పోలీసులు అరెస్ట్ చేశారని, దీనిపై ఆ దేశ విదేశాంగ శాఖను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

200 ఏళ్ల క్రితం నీలి రంగులో సూర్యుడు..బయటపడిన రహస్యం



దాదాపు 200 సంవత్సరాల క్రితం సూర్యుడు నీలి రంగులో కనిపించాడు. అయితే, చాలా కాలంగా రహస్యంగ ఉన్న ఈ సైన్స్ దృగ్విషయాన్ని శాస్త్రవేత్తలు ఛేదించారు. 1831లో భూమిపై సంభవించిన భారీ అగ్నిపర్వత విస్ఫోటమే ఇందుకు కారణమని వారు తేల్చారు. అగ్నిపర్వతం పేలుడు నుంచి ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూ వాతావరణంలోకి ప్రవేశించి భారీగా విస్తరించి మేటలు వేసిందని, అందుకే భూమి నుంచి చూస్తే సూర్యుడు నీలి రంగులో కనిపించాడని శాస్త్రవేత్తలు తేల్చారు. అగ్నిపర్వతం విస్ఫోటం కారణంగానే ఆ ఏడాది భూగ్రహంపై వాతావరణం చల్లబడిందని, విచిత్రమైన కొన్ని మార్పులు సంభవించాయని వారు వివరించారు. ఈ మేరకు 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్‌అకాడమీ ఆఫ్ సైన్సెస్' (పిఎన్ఎఎస్) జర్నల్‌లో ఒక అధ్య యనం ప్రచురితమైంది. స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ విషయాలను నిర్ధారిం చారు. 1831లోవాతావరణ రికార్డులు అన్నింటినీ విస్తృతంగా విశ్లేషిం చిన తరువాత వారు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అగ్నిపర్వతం నుంచి, మంచు అంతర్భాగం నుంచి సేకరించిన రెండు బూడిదల ను ల్యాబ్‌లో కలిపి విశ్లేషించగా అసలు విషయం బయటపడిందని అధ్యయ న సహరచయిత విల్ హచిసన్ తెలియజేశారు. సూర్యుడు నీలి రంగులో కనిపించడానికి కారణాన్ని తెలుసుకున్నామని ఆయన చెప్పారు. కాగా, ప్రస్తుతం రష్యా, జపాన్ మధ్య వివాదాస్పద భూభాగంలో ఉన్న సీముషీర్ ద్వీపంలోని 'జవారీట్‌స్కీ' అనే అగ్నిపర్వతం 1831లో పేలింది. ఆ ప్రకృతి విపత్తుకు సంబంధించిన వివరాలణు ఎవరూ రాతపూర్వకంగా నమోదు చేయలేదు. విస్ఫోటం సంభవించిన ద్వీపం చాలా దూరంలో ఉండడం, ఆ ప్రాంతంలో జనావాసాలు కూడా లేకపోవడతో ఆ రోజుల్లో ఎవరూ అంతగా పట్టించుకోలేదు.

మైక్ కిందపడేసి.. ఇంటర్వ్యూ నుంచి వెళ్లిపోయిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనవ్యవహారశైలితో తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బహిరంగంగా తన అసహనాన్ని వ్యక్తంచేసిన ఆయన.. మైక్ తీసి కిందపడేశారు. ఇక చాలు అంటూ బయటకు వెళ్లిపోయారు. మీట్ ది ప్రెస్ ఇంట ర్వ్యూలో భాగంగా ఇరాన్ యుద్ధం ట్రంప్‌నకు ప్రశ్నలు ఎదుర య్యాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న చర్చలు ఎక్కడివరకు వచ్చాయని హోస్ట్ అడిగారు. అలాగే గత ప్రభుత్వం అన్యాయంగా పలువురిని లక్ష్యంగా చేసుకుందని ఆరోపిస్తూ.. వారికి పరిహారం ఇచ్చే ఉద్దేశంతో ప్రతిపాదించిన యాంటీ వెపనైజేషన్ స్కీమ్‌ను గురించి ప్రశ్నించారు. ఈ చర్చ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్, మీడియాపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. అలాగే 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ తాను చేసిన ఆరోపణ లను సమర్థించుకున్నారు. అయితే వీటన్నింటికి ఆధారాలు చూపించా లంటూ హోస్ట్ క్రిస్టెన్ వెల్కర్ పదేపదే అడిగారు. దీంతో ట్రంప్ సహనం కోల్పోయారు. ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ "చాలా ఆధారాలున్నాయి. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. మళ్లీ ఇప్పుడు కాలిఫోర్నియాలో జరుగుతోన్న మేయర్ ఎన్నికల్లోనూ అదే జరుగుతో ంది. ఓటింగ్ పూర్తయినా కౌంటింగ్ ఆలస్యమవుతుండటం ఇందుకు నిదర్శనం" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు.

బక్కచిక్కిన రూపాయికి ఆర్‌బీఐ చికిత్స



"ఈ సారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చన్న అంచనాలు నిజమైతే గ్రామీణ గిరాకీ, ప్రైవేటు వినియోగంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీన్ని తగ్గించడానికి చర్యలు తీసుకున్నా, ఇంధనం - ఇతర ముడిపదార్థాల ధరలు పెరుగుతున్నందున ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం పడొచ్చు. అవసరమైన వస్తువులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నా, వ్యయాలు అధికమవుతున్నాయి. మొత్తం మన వ్యవస్థపై ప్రభావం ఎంత ఉంటుందనేది, ఇరాన్ యుద్ధం ఎంత కాలం కొనసాగుతుందనే దానిపై ఆధారపడి ఉంది." ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అంచనాలకు తగినట్లుగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) కీలక రెపో రేటును యథాతథంగా కొనసాగించింది. పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతూనే ఉన్నందున, వృద్ధిరేటు, ద్రవ్యోల్బణానికి ఇబ్బందులు తలెత్తవచ్చన్న అంచనాల మధ్య రూపాయికి మద్దతునివ్వాలని నిర్ణయించింది. ఇందు కోసం విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి పలు చర్యలను ప్రకటించింది. 11 నెలల పాటు దిగుమతులకు సరిపడా విదేశీ మారకపు నిల్వలు ఉన్నట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. అంతర్జాతీయ పరిస్థితుల వల్లే.. బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద తీసుకునే రుణాలకు వర్తించే వడ్డీ రేటు అయిన రెపో రేటును 5.25% వద్దే కొనసాగించాలని పరపతి విధాన కమిటీ(ఎమ్‌పీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. తటస్థ ధోరణినీ కొనసాగించింది. వడ్డీ రేట్లను సవరించకపోవడం ఇది వరుసగా మూడోసారి. 'అంతక్రితం సంక్షోభాలతో పోలిస్తే, ఈసారి భారత్ బలమైన స్థూల ఆర్థిక మూలాలతోనే అంతర్జాతీయ అనిశ్చితిని ఎదుర్కొంటోంది. అయితే ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే కమొడిటీ ధరలు, సరఫరా ఆటంకాలు పెరిగి ఆర్థిక వృద్ధి అంచనాలపై ప్రభావం చూపగలవ'ని శుక్రవారం విధాన నిర్ణయాల ప్రకటనల సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ పరిస్థితులు రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నాయని కమిటీ గుర్తించింది. అందుకే మరింత స్పష్టత వచ్చేవరకు రేట్ల సవరణ విషయంలో వేచిచూడాలని నిర్ణయించారు. ఆహార ధరలు పెరగొచ్చు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు స్తబ్దుగానే ఉన్నా, పెరుగుతున్న వ్యయాలు కాస్తా వేతనాలు, ద్రవ్యోల్బణ అంచనాలపై ప్రభావం చూపొచ్చు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదు కావొచ్చన్న అంచనాలు (ఎల్ నినో) నిజమైతే.. రాబోయే నెలల్లో ఆహార ధరలు పెరగొచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. 2026-27లో జీడీపీ 6.6 శాతమే! ప్రస్తుత ఆర్థిక సంవత్సర జీడీపీ వృద్ధి అంచనాలను 6.6 శాతానికి ఆర్‌బీఐ సవరించింది. వృద్ధిరేటు 6.9 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2025-26కు అంచనా వేసిన 7.6 శాతంతో పోల్చినా ఇది తక్కువే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనాను 5.1 శాతానికి పెంచింది. మూడో త్రైమాసికంలో ధరలు నెమ్మదించడానికి ముందు 5.9 శాతానికీ చేరొచ్చని అభిప్రాయపడింది.

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

"పెట్టుబడిదారి వ్యవస్థ అంతులేనిలాభాల కోసం ఆయుధాలను తయారుచేస్తుంది. వాటితో పాటు శవపేటికలు కూడా అమ్ముడు పోవాలని చూస్తుంది. అందులో కూడా లాభాలు గడించాలని యుద్ధాలను తెచ్చిపెడుతుంది" అంటాడు కార్ల్‌మార్క్స్. సామ్రాజ్యవాదుల రక్తపిపాస, పెట్టుబడి లాభాపేక్ష లేకుండా మానవాళి చరిత్రలో జరిగే యుద్ధాలు దాదాపు అరుదు. ఈ యుద్ధజ్వాలల్లో సామాన్యులే సమిధలవుతారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడులు చేయడాన్ని చెప్పవచ్చు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకు తీవ్రమవుతున్నాయి. గంటగంటకూ పరిస్థితి మారిపోతుంది. యుద్ధోన్మాదంతో చెలరేగుతున్న అమెరికా, ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు ఇరాన్ ప్రతిఘటన దాడులు చేస్తోంది. ఈ సందర్భంగా ఎప్పుడు ఏ యుద్ధం వచ్చినా గుర్తుకు వచ్చే కవిత- "యుద్ధం ముగుస్తుంది. నాయకులు షేక్‌హాండ్స్ ఇచ్చుకుంటారు. నవ్వుతూ ఫొటోలు దిగుతారు. ఒక ముసలితల్లి అమరుడైన యుద్ధవీరుడి కోసం ఎదురుచూస్తుంది. ఒక వివాహిత తనభర్త కోసం ఎదురుచూస్తోంది. పిల్లలు వీర యోధుడైన తమ తండ్రి కోసం ఎదురుచుస్తారు. మన దేశాన్ని ఎవరు అమ్మారో నాకు తెలియదు. కానీ, దీని మూల్యం చెల్లించే వారిని మాత్రం నేను చూశాను" మహమ్మద్ డార్విస్ (పాలస్తీనా కవి) స్వప్నాలు చిద్రమై? బతుకులు అస్తవ్యస్తమై? శిథిలమై? రోడ్డున పడ్డ బాధితులు ఎందరో! ఇంత జరిగినా కూడా మానవాళికి ముప్పు తొలగిందా? అంటే లేదనే చెప్పాలి. సామ్రాజ్యవాదం బరితెగింపే దీనికి కారణం. వ్యక్తిగత లాభాపేక్షతో, యుద్ధాలను తెచ్చిపెట్టుకొని, ఎన్నో ఏళ్లుగా మానవుడు సాధించిన ప్రగతి,నాగరికతలను మన చేతులతో మనమే నాశనం చేసుకుంటున్నాం. అణుబూచిని కారణంగా చూపి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, రక్షణ మంత్రి, మరో 44 మంది ఆర్మీ కీలక అధికారులు మరణించారు. ప్రతిగా ఆత్మ రక్షణలో భాగంగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ పశ్చిమాసియాలోని సైనిక స్థావరాలపై భీకర దాడులు జరిపింది. దీంతో ప్రపంచమంతా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. శాంతి ఒప్పందాలు జరగని పక్షములో ప్రపంచం మరో పెనుముప్పును ఎదుర్కొక తప్పదు. ఇప్పటికే పచ్చిమాసియా అగ్నిగుండంగా మారింది. అమాయక ప్రజలు ముఖ్యంగా పసిపిల్లలు ఈ యుద్ధంలో చనిపోతున్నారు. ఇప్పటివరకు ఈ రెండేళ్లలో ఇజ్రాయిల్ మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలపై వేల సంఖ్యలో దాడులు చేసింది. అమెరికా గత 132 సంవత్సరాలుగా ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ 'వస్తాదు'గా తయారై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. భద్రత,స్వేచ్ఛ పేరుతో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుని, ఆ దేశాలలో తమను వ్యతిరేకించే పాలకులను తొలగించడంతో పాటు, ఆ దేశాల్లో కల్లోలాలు సృష్టిస్తున్నది.2025లో వెనిజులా అధ్యక్షుడిని ఖైదు చేయటం వరకు అదే ధోరణి. అదే బలుపు.

అదే ఆధిపత్యం. 1893లో హవాయిలో రాచరికాన్ని కూలదోయటం మొదలు 2023లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను పదవి నుండి తొలగించి, చంపటం, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, పాలస్తీనా పరిణామాలు మొత్తంగా అమెరికా ఇతర దేశాలలో సైనికు జోక్యం చేసుకున్న సందర్భాలు 150కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కన్ను పశ్చిమాసియాపై పడింది. అక్కడ ఉన్న చమురు, ఇతర వనరులు దోచుకోవటం లక్ష్యంగా పెట్టుకొని, పశ్చిమ ఆసియాలో తన కీలుబొమ్మ దేశంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించి, 1948లో ఇజ్రాయిల్ అనే 'టెర్రరిస్ట్' దేశాన్ని ఏర్పాటు చేసింది. అప్పటినుండి పశ్చిమ ఆసియాలో రక్తపాతం సృష్టిస్తున్నది. పాలస్తీనాలో జాతి హననానికి కూడా కారణమైంది. ఇది అమెరికా రక్తచరిత్ర. పశ్చిమాసియాలో ముడి చమురు,ఆయిల్, గ్యాస్ లాంటి ఖనిజ వనరులు కలిగి ఉండటం, మంచి రవాణా మార్గాలు ఉండటం కారణంగా, ఈ ప్రాంతం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగింది. ఎగుమతి దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉంది.

సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్



విజయవాడ, : ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరున తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు.రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది.వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు.పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది. అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

డేంజర్ లో డ్యామ్!



కర్నూలు: శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (సీడీఎస్ఏ)టీమ్ పరిశీలించింది. శ్రీశైలం జలాశయం వ్యూ పాయింట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం డ్యామ్ గ్యాలరీ, క్రస్ట్ గేట్లను, ప్లంజిపూల్ పరిశీలించారు. ప్లంజ్‌పూల్‌తో ఆనకట్టకు నష్టం లేదని సీడీఎస్ఏ చైర్మన్ డీకే శర్మ తెలిపారు. ఎలాంటి అత్యవసరమైన చర్యలు అవసరం లేదని నిపుణుల టీమ్ తమకు తెలిపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.శ్రీశైలం జలాశయానికి ప్లంజ్‌పూల్‌తో ఎలాంటి నష్టం లేదని సీడీఎస్ఏ (సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) చైర్మన్ డీకే శర్మ తెలిపారు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా రెండు వైపులా గోడలు నిర్మించాలని సూచించారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటూ ప్లంజ్‌పూల్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డీకే శర్మ నేతృత్వంలోని సీడీఎస్ఏ టీమ్ శ్రీశైలం జలాశయాన్ని, గ్యాలరీ, క్రస్ట్‌గేట్లను పరిశీలించింది.. మార్పు, చేర్పులతో పాటుగా మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఏపీ ప్రభుత్వానికి ప్రస్తుతం జలాశయం దగ్గర జరుగుతున్న పనులపై నివేదిక అందజేస్తామన్నారు.శ్రీశైలం డ్యామ్ దగ్గర ఏడేళ్ల కాలంలో ప్లంజ్‌పూల్‌లో లోతు పెరగలేదని జల వనరులశాఖ చీఫ్ ఇంజినీరు కబీర్ బాషా తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన టీమ్ జలాశయం దగ్గర ప్రస్తుతానికి ఎలాంటి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్యామ్ దగ్గర అప్రోచ్ రోడ్డు, షార్ట్ క్రీటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలకు కీలకం.. సాగు, తాగునీరు అందించడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. డ్యామ్ దగ్గర గేట్లు కింద ఆప్రాన్ దగ్గర ప్లంజ్‌పూల్ (భారీ గొయ్యి) ఏర్పడింది. గేట్లు ఎత్తి నీళ్లు విడుదల చేసిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు కిందపడటంతో ఇలా పెద్ద గొయ్యి ఏర్పడింది. అలా వెంటనే అధికారులు స్పందించి ఈ ప్లంజ్‌పూల్ విస్తరించకుండా డ్యాం పునాదులకు రక్షణగా ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేశారు. 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కొట్టుకుపోయాయి. ఆ తర్వాత చిన్న, చిన్న మరమ్మతులు మాత్రం చేయించారు. ఈ ప్లంజ్ పూల్ విషయంలో అందోళన వ్యక్తం కావడంతో ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధ్యయనం చేసింది.. నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసింది.. వారంతా ప్రాజెక్టును పరిశీలించారు. తాజాగా సీడీఎస్ఈ టీమ్ ప్రాజెక్టును పరిశీలించి పలు కీలక సూచనలు చేసింది.

ఎండిఆర్-టీబీ చికిత్సలో శస్త్రచికిత్స కీలకం

వైద్య రంగంలో అధునాతన విధానాలు

యశోద హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మంజునాథ్ బాలే

కరీంనగర్: భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీడ్రగ్- రెసిస్టెంట్ ట్యూబర్‌క్యులోసిస్ (ఎండి ఆర్-టీబీ) నివారణలో బహుళ విభాగాల సమన్వయం ఎంతో అవసర మని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు. యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?సాధారణ టీబీ మందులకు లొంగని వ్యాధిని ఎండిఆర్-టీబీ గా పరిగణిస్తారని, దీని చికిత్స అత్యంత క్లిష్టమైనదని వివరించారు. డ్రగ్ థెరపీ ఈ వ్యాధి చికిత్సకు పునాది అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఊపిరితిత్తుల భాగానికి వ్యాధి పరిమితమైనప్పుడు, నిరంతర ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు, ఊపిరితిత్తులు దెబ్బతిన్న సందర్భాల్లో శస్త్రచికిత్సను సిఫార్సు చేస్తామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి లోబెక్టమీ, సెగ్మెంటెక్టమీ వంటి అధునాతన విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధి నిర్వహణలో పల్మోనాలజిస్టులు, సర్జన్లు, మైక్రో బయాలజిస్టుల సమన్వయం రోగి ప్రాణాలను కాపాడుతుందని స్పష్టం చేశారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, మందుల వాడకంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విరామం ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనంతరం కరీంనగర్ కు చెందిన మహిళా కు యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ లో విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. అనంతరం మహిళా ఆమె తండ్రి యశోద హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను..ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.విశాఖప ట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకో గా..దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరి నందుకు ఆనందంగా ఉందన్నారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి.పలాస, సుమ్మాదేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రుల తో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత నస్యశ్యా మలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

అద్దె కార్యాలయం రెడీ: విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస- ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నా యి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ.

ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది. మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు కొనసాగు తున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబం ధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ.విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను నాలుగు డివిజన్ల తో ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు.

5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్‌లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. కొండాపూర్‌లో 20 ఎకరాల వేలం వేయడానికి హైద రాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములు వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలనిలని ప్రభుత్వం భావించింది. అయితే భూములు వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది.బంజారా హిల్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి. దీంతో కొండ ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్‌లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరా లను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది.మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్‌లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది. మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయా లను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి.

3 నగరాల్లో ఫుడ్ స్ట్రీట్స్..



వరంగల్ : తెలంగాణలోని హన్మకొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ నగరాల ప్రజలకు గుడ్ న్యూస్. సాయంత్రం కుటుంబంతో కలిసి స్ట్రీడ్ ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఈ మూడు నగరాల్లో త్వరలోనే హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం స్థలాల అన్వేషణ పూర్తి కాగా.. త్వరలోనే మిగతా ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఫుడ్ స్ట్రీట్లలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని భావించే వారు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. చాలా మందికి స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టం. సాయంత్రం అయితే చాలు బజ్జీలు, పునుగులు, పానీపూరీ.. ఇలా ఏదో ఒకటి లాగించకపోతే మనసు ఊరుకోదు. అయితే వాటిని తయారు చేయడానికి ఎలాంటి పదార్థాలు వాడుతున్నారు? వాటిని విక్రయించే ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయో లేవో అనే భయం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు హైజినిక్ స్ట్రీట్ ఫుడ్ అందేలా చూడటం కోసం కేంద్రం ప్రభుత్వం కీలక ప్రయత్నం చేస్తోంది. దేశవ్యాప్తంగా 100 హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 86 సెంటర్లకు అనుమతులు ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఒక్కో సెంటర్ కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తోందిఈ క్రమంలోనే తెలంగాణలోని హనుమకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను సైతం గుర్తించారు. సామాన్య ప్రజలు ఆహారం క్వాలిటీ గురించి, అందులో వాడిన పదార్థాల గురించి ఎలాంటి భయం లేకుండా.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఫుడ్ స్ట్రీట్స్ ఉంటాయి. దుమ్ము ధూళితో ఇబ్బంది లేకుండా చూడటం కోసం, సులభంగా శుభ్రం చేసేందుకు వీలుగా ఫుడ్ స్ట్రీట్స్ ప్రాంగణం మొత్తం టైల్స్ వేస్తారు. రాత్రి టైంలో ఆకర్షణీయమైన లైటింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నారు.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే ఫుడ్ స్ట్రీట్స్‌లో స్టాల్స్ కేటాయిస్తారు. ఈఐంఎ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తారు.

సంపన్నుల సంపద భయం!

'సంపద ఒక వైపు కేంద్రీకృతమయ్యే కొద్దీ మరోవైపు పేదరికం, అభద్రత, పేదరికం పెరుగుతాయి. ఈ ప్రక్రియ కార్మిక వర్గంలో అశాంతి, ఆగ్రహం, విప్లవ చైతన్యాన్ని పెంచుతుంది' కొన్ని వందల సంవత్సరాల క్రితం కారల్ మార్క్స్ చెప్పిన మాట ఇది! సరళీకరణ ఆర్థిక విధానల ఫలితంగా మన దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రస్తుతం పెరుగుతున్న అంతరాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.శతకోటీశ్వరుల సంపద అనూహ్యంగా పెరుగు తుండగా, సామాన్యుల రోజువారీ జీవనం కూడా కష్టమవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. ఈ పరిస్థితి సంపన్నుల్లో సైతం ఆందోళనకు దారి తీస్తోందా? కార్మికవర్గం జీవన భద్రతను కూడా కోల్పోతే తిరుగుబాటు అనివార్యమన్న మార్క్స్ చెప్పిన మాట వారిని భయపెడు తోందా? దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైన కొందరు శతకోటీశ్వర్లు తమపై తక్షణమే సంపద పన్ను విధించాలం టూ వివిధ దేశాల ప్రభుత్వాలను కోరుతూ విడుదల చేసిన బహిరంగ లేఖ ఇటువ ంటి అనుమానాలనే కలిగిస్తోంది.

24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 400 మంది సంపన్నులు ఆ లేఖపై సంతకాలు చేశారు. అంతటితో ఆగకుండా 'టైమ్‌టు విన్ 'పేరిట ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శతకోటీశ్వరు లను సంతకాలు చేయాలని కోరుతున్నారు.

లోక్‌పాల్ తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట..!

అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం.. అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవస్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ నేతలఅవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది.

వాయిదా వేద్దాం..



ప్రస్తుత డిజిటల్ యుగంలో.. చాలామంది స్మార్ట్‌ఫోనే ప్రపంచంగా బతికేస్తున్నారు. ఉదయం లేవగానే.. ఫోన్‌ను చేతిలోకి తీసుకుంటున్నారు. మంచం మీదినుంచే.. సోషల్ మీడియా మెసేజ్‌లు, తాజా వార్తల ను తనిఖీ చేస్తున్నారు. అయితే, ఈ అలవాటు మెదడు పనితీరుపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యూరో సైంటిస్ట్‌లు హెచ్చరిస్తున్నారు. ఉదయాన్నే ఫోన్‌లో తలదూర్చడం వల్ల.. ఆలోచనా విధానం, సృజనాత్మక సామర్థ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఉదయం మేల్కొన్న తర్వాతి మొదటి 15-20 నిమిషాలు మెదడుకు చాలా ముఖ్యమైన సమయం. అప్పుడే మెదడు 'పీక్ న్యూరోప్లాస్టిక్ మోడ్'లోకి ప్రవేశిస్తుంది. అంటే.. ఏదైనా నేర్చుకోవడానికి, మార్పులను స్వీకరించడానికి మెదడుకు ఉండే సామర్థ్యం. రాత్రంతా నిద్రలో ఉండి.. ఉదయాన్నే మేల్కొన్నప్పుడు ఈ సామర్థ్యం అత్యధిక స్థాయిలో ఉంటుందట. కాబట్టి, ఏదైనా ప్రేరణ కలగడానికి, దృష్టిని మెరుగుపరుచుకోవడానికి, లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, సృజనాత్మకంగా ఉండటానికి.. మెదడుకు ఇదే సరైన సమయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ, ఆ సమయంలో ఫోన్‌తో గడపడం వల్ల.. మెదడు సృజనాత్మక ఆలోచనలపై ప్రభావం పడుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా.. ఉదయాన్నే ఏదైనా ఇబ్బందికర సమాచారం, వార్తల గురించి విన్నప్పుడు మెదడు 'హై అలర్ట్' మోడ్‌లోకి వెళ్తుందట. మంచం మీదినుంచి లేవడానికి ముందే.. మెదడులో ఆందోళన, ఒత్తిడి పెరుగుతుందట. దీనిని నివారించడానికి '20 నిమిషాల ట్రిక్'ను అనుసరించాలని చెబుతున్నారు. నిద్ర లేచిన వెంటనే కాకుండా ఫోన్‌ను చూడటాన్ని 20 నిమిషాలు ఆలస్యం చేయాలని చెబుతున్నారు. మొదటి 20 నిమిషాలు ప్రశాంతంగా, సానుకూలంగా ఏదో ఒక పనిచేయాలని సూచిస్తున్నారు. చిన్నపాటి ఎక్సర్‌సైజ్‌లు చేయడం, రోజువారీ చేయాల్సిన పనుల లిస్ట్‌ను తయారు చేసుకోవడం, ప్రధాన లక్ష్యాల గురించి ఆలోచించడం చేయాలని అంటున్నారు. మెదడుపై సానుకూల ప్రభావం చూపుతుందనీ, ఏకాగ్రత, సంతోషం పెరుగుతాయనీ చెబుతున్నారు.

యువతలో గుండెపోటులు ఎందుకు..



హైదరాబాద్, : ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుం డా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవ చ్చు. యువతలో గుండెపోటు నివారించడా నికి పండ్లు, కూరగా యలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలం టున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతు న్నారు. కార్డియాక్ అరెన్ట కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు.

స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

లక్షణాలు గుర్తిస్తే..ప్రమాదం దూరం

క్యాన్సర్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారి అందర్నీ ప్రమాదంలోకి నెట్టేస్తున్నది. అయితే క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాన్ని తగ్గించొచ్చు. నరైన నమయంలో వైద్యం తీనుకుంటే ప్రాణాపాయస్థితి నుంచి బయటపడి, సాధారణ జీవితం గడపొచ్చు. చాలామంది క్యాన్సర్ లక్షణాలపై అవగాహన లేక సమస్యను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ పది లక్షణాలను గమనించి, వెంటనే వైద్యుణ్ని సంప్రదిస్తే.. ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చు. అకస్మాత్తుగా బరువు తగ్గడం: ఒకే నెలలో నాలుగైదు కిలోలు తగ్గుతు న్నారంటే జాగ్రత్త పడాలి. కిలోల కొద్దీ బరువు ఒకేసారి తగ్గితే, అది కడుపు, అన్నవాహిక, ఊపిరితిత్తులు, క్లోమ క్యాన్సర్



లక్షణం కావచ్చు.ఎక్కువ అలసట: చిన్నచిన్న పనులకే ఎక్కువగా అలసిపోతున్నా, అది క్యాన్సర్ లక్షణం కావచ్చు.

లవ్ - రిలేషన్‌పై మిల్కీ బ్యూటీ సంచలన వ్యాఖ్యలు

నేటి యువతకు ప్రేమ, సంబంధం (రిలేషన్) అంటే ఏంటో తెలియదని హీరోయిన్ తమన్నా అంటున్నారు. విజయ్ వర్మ కు బ్రేకప్ చెప్పినప్పటి నుంచి, సమయం దొరికిన ప్రతిసారి ఇలా ఏదో ఒక లెక్చర్‌ను తమన్నా ఇస్తూనే ఉంది. ఆమె లెక్చర్ వింటుంటే.. ఇందులోనే ఆమె బ్రేకప్‌కి కారణం ఉందా?అని అనిపించేలాఉంటుందంటే, అతిశయో క్తి కానే కాదు. అసలెందుకు విజయ్ వర్మతో బ్రేకప్ అయిందనే విషయం ఇప్పటి వరకు రివీల్ చేయని తమన్నా.. ప్రేమ ఒక్కరికే, ఒక్కరితోనే ఉండాల్సిన అవసరం లేదని, ఎన్నిసార్లైనా ప్రేమలో పడవ చ్చంటూ.. సరికొత్త అర్థాన్ని యువతకు తెలియజేస్తోంది. తాజాగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో.. "ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ ఉంటుంది. అది ఒక్కసారి మాత్రమే కాదు.. పలుమార్లు పుడుతుంది. అదే నిజమైన ప్రేమ. నేటితరం యువతకు లవ్, రిలేషన్ అంటే ఏంటో తెలియదు. మరికొందరు గందరగోళానికి గురవుతుంటారు. ఒక వ్యక్తినినిజంగా ప్రేమించాలని భావిస్తే..వారికిపూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మన భావాలను బలవంతంగా రుద్దడం ద్వారా ప్రేమను నిరూపిం చుకోలేరు. ప్రేమ అనేదిఒకేఒకసారి అనుభవంగాఉండాల్సిన పనిలే దు. అది జీవితంలోఅనేకసార్లు జరగాల్సిన ప్రేరణ.అది బహిరంగంగా హావభావాల ద్వారా వ్యక్తపరిచేదికాదు. భావోద్వేగపరంగా అంతర్లీ నంగా పుడుతుంది" అని పేర్కొన్నారు. ఆమె మాటలు చూస్తుంటే.. ప్రేమవిషయంలో ఆమె స్వేచ్ఛను కోరుకుంటుందనే విషయం అర్థమవుతోంది. ఈస్వేచ్ఛ కారణంగానే విజయ్‌వర్మకు ఆమె బ్రేకప్ చెప్పిందా? అసలు పెళ్లి వరకు వెళ్లిన ఈ జంట.. సడెన్‌గా విడిపో వడానికి కారణం



ఏమై ఉంటుంది? తమన్నాని విజయ్ వర్మ అనుమా నించాడా? లేక మరేదైనా కారణం ఉందా? అనేది మాత్రం తెలియాల్సి ఉంది. పైనఆమె చెబుతున్న మాటలను చూస్తుంటే.. కచ్చితంగా ఏదో మెసేజ్ అయితే తమన్నా ఇస్తుందని మాత్రం అనిపిస్తోంది.

రాముడికి ఇచ్చిన మాట కోసం!



పానిండియా బ్లాక్‌బస్టర్ 'హను-మాన్'కి సీక్వెల్‌గా వస్తున్న మైథలాజికల్ అడ్వెంచర్ 'జై హనుమాన్'. సప్త చిరంజీవుల మేళవింపుతో కూడిన కథాంశంతో హాలీవుడ్ 'అవెంజర్స్'ని తలపించేలా దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కిస్తున్న ఈ వెండితెర అద్భుతానికి కథానాయకుడు 'కాంతార'ఫేం రిషబ్‌శెట్టి. ఇందులో ఆయన వీరాంజనేయుడిగా కనిపించబోతున్నారు. రానా దగ్గుబాటి కీలక పాత్ర పోషించనున్నారు. ఆపాత్ర వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచింది. ఇక శుక్రాచార్యుడిగా అక్షయ్‌ఖన్నా.. ఇలా వివిధ పాత్రల్లో దేశంలోని పేరెన్నికగన్న తారలంతా ఈ సినిమాలో కనిపించబోతున్నారు. ఇప్పటికే మొదలైంది. రిషబ్‌శెట్టి, రానా, అక్షయ్‌ఖన్నాలపై కీలక సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కిస్తున్నారు.

రాముడికిచ్చిన మాట కోసం హనుమంతుడు చేసిన యుద్ధమే ఈ సినిమా అని ఇన్‌సైడ్ టాక్. సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈచిత్రానికి సంగీతం: గౌర హరి.

హీరోలకే అంత ప్రాధాన్యత ఎందుకు

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ తాజాగా అంతర్జాతీయ వేదికైన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న పురుషాధిక్యత గురించి ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. కాన్స్ వేదికపై మాట్లాడిన ఆలియా భట్.. భారతీయ సినిమాల్లో చాలా కథలు ఇప్పటికీ హీరోల చుట్టూనే తిరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. దాదాపు 75 శాతం సినిమాల్లో కథ కంటే హీరోకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "సినిమాలో హీరో ఉన్నాడా లేదా అనే దానికంటే, కథ బలంగా ఉందా అనే విషయానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి" అంటూ ఆమె అభిప్రాయపడ్డారు. ఆలియా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఆమె ధైర్యంగా నిజం మాట్లాడిందని ప్రశంసిస్తుండగా, మరికొందరు మాత్రం తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్‌ను పొగిడే క్రమంలో భారతీయ సినిమాను తక్కువ చేసి మాట్లాడారంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. అలాగే, ఆమె వ్యక్తిగత జీవితాన్ని కూడా ఈ వివాదంలోకి లాగుతున్నారు. ఆమె భర్త రణబీర్ కపూర్ నటించిన యానిమల్ వంటి సినిమాలు తీవ్ర పురుషాధిక్యతతో నిండిపోయి ఉన్నాయని, అలాంటి చిత్రాలపై ఆలియా ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తున్నారు. ఇండస్ట్రీలో మార్పు కావాలని చెబుతున్నవారు ముందుగా తమ ఇంటి నుంచే ప్రారంభించాలి అంటూ కొందరు కౌంటర్లు ఇస్తున్నారు.

బాక్సులు బద్దలయ్యే ఇంట్రడక్షన్?

దర్శకుడు కేఎస్ రవీంద్ర(బాబీ) మెగా ఎంట్రీకి రంగం సిద్ధం చేస్తున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ, లోహిత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రీప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే దర్శకుడు బాబీ షూట్‌ని మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా తొలిరోజు మెగాస్టార్ ఇంట్రడక్షన్ సీన్‌ని తీసేందుకు ఆయన రంగం సిద్ధం చేస్తున్నారట. ఈ ఎంట్రీ సీక్వెన్స్ కోసం ప్రస్తుతం భారీ సెట్స్‌ని నిర్మిస్తున్నారు. ఈ సీక్వెన్స్‌లో మెగాస్టార్‌ని కొత్తగా చూపించేందుకు బాబీ ప్రణాళికలు రచిస్తున్నారు. చిరంజీవితోపాటు మొత్తం నలభై మంది ఫైటర్స్ కూడా ఈ సీక్వెన్స్‌లో కనిపిస్తారట. కుటుంబ భావోద్వేగాలే ప్రధానంగా సాగే ఈ కథలో చిరంజీవి పాత్ర చిత్రణ అభిమానులు పండుగ చేసుకునేలా ఉంటుందని సమాచారం. గతంలో చిరు, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ సినిమా అంతకు మించి ఉంటుందని డైరెక్టర్ టీమ్ చెబుతున్నది. సంక్రాంతికి సినిమాను విడుదల చేయాలనే ఉద్దేశంతో నిర్మాతలు ఉన్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com